మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ఉచిత బస్సుతో మహిళలకు ఆర్థిక భారం తగ్గించిన ప్రభుత్వం

◆ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మార్చి31, ప్రభాతవార్త : మహాలక్ష్మి పథకం మహిళలకు స్వేచ్ఛ, భరోసా కల్పిస్తూ వారి ఆర్థిక భారం తగ్గించి సాధికారతను పెంపొందిస్తున్నదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. మంగళవారం గద్వాల్ ఆర్టీసీ డిపోలో మహాలక్ష్మి పథకం ద్వారా 290 కోట్ల ఉచిత ప్రయాణాలు జరిగి 10,000 కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా అయిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అమలు చేసిన తొలి పథకం మహాలక్ష్మి (ఉచిత బస్సు) పథకమని తెలిపారు. మహిళల సాధికారతకు ఈ పథకం ఒక కీలక అడుగుగా నిలిచిందని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక భారాన్ని తగ్గిస్తూ, వారికి సురక్షితమైన, సులభమైన రవాణా సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఉద్యోగాలు, వైద్య సేవలు, విద్య కోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకుంటూ ఆత్మస్థైర్యాన్ని పెంచుకుంటున్నారని తెలిపారు. జోగులాంబ గద్వాల్ బస్ స్టేషన్ పరిధిలో గత రెండు సంవత్సరాల్లో సుమారు..110 కోట్ల ప్రయాణ చార్జీని మహిళలుఆదా చేసుకున్నారని, దాదాపు 28 లక్షల మంది ఈ సేవలను వినియోగించుకున్నారని వెల్లడించారు. రోజుకు సగటున ..13 లక్షల వరకు ప్రభుత్వం ఖర్చు చేస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. వచ్చే ఏడాదికి ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నదని తెలిపారు. ఇప్పటికే మండల సమాఖ్యల ద్వారా బస్సులను అద్దెకు ఇవ్వడం ప్రారంభించామని, భవిష్యత్తులో మరిన్ని బస్సులను ఆర్టీసీకి అద్దెకు అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మన్ జయలక్ష్మి, ఆర్టిసి డిపో మేనేజర్ సునీత, ప్రజాప్రతి నిధులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఆన్లైన్ ద్వారానే ఇసుక.. నేటి నుంచి అమలు

◆ మహబూబ్‌నగర్ కలెక్టర్ కుష్బూ గుప్తా వెల్లడి

మహబూబ్‌నగర్, మార్చి31 ప్రభాతవార్త: జిల్లాలో ప్రభుత్వ అవసరాలకు, గృహ నిర్మాణానికి ఇసుక సరఫరాకు ఏప్రిల్ 1 నుండి ఆన్లైన్ ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. ఏప్రిల్ 1నుంచి మాన్యువల్ కూపన్ లు జారీ చేయరాదని తహశీల్దార్ లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మాన్యువల్ కూపన్‌లు ఇసుక సరఫరాకు జారీ చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

శాంతి, సామరస్యమే లక్ష్యం

- పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకుందాం..
- శాంతి కమిటీ సమావేశంలో మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్

మాట్లాడుతున్న ఎస్పీ జానకి ధరావత్

మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 31, ప్రభాతవార్త: పండుగలను కూడా పరస్పర గౌరవంతో, మతసామరస్యంతో జరుపుకోవాలని మహబూబ్ నగర్ ఎస్పీ జానకి ధరావత్ సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ డి.జానకి శాంతి కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి హిందూ, ముస్లిం ఇతర మతాల పెద్దలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సమాజంలో శాంతి, సామరస్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సమావేశంలో పాల్గొన్న వారందరూ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల ఉగాది, రంజాన్ మరియు శ్రీరామనవమి పండుగలు జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించబడినట్లు తెలిపారు. ఇదే విధంగా రాబోయే హనుమాన్ జయంతి, బక్రీద్ వంటి పండుగలను కూడా పరస్పర గౌరవంతో, మతసామరస్యంతో జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరగకుండా అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు.

సోషల్ మీడియాపై ప్రత్యేక హెచ్చరిక: సోషల్ మీడియా వేదికలలో తప్పుడు ప్రచారం చేయడం, వదంతులు వ్యాప్తి చేయడం, ఒక మతాన్ని లేదా సంఘాన్ని లక్ష్యంగా చేసుకుని రెచ్చగొట్టే వ్యాఖ్యలు, పోస్టులు, వీడియోలు షేర్ చేయడం పూర్తిగా చట్టవిరుద్ధమని ఎస్పీ స్పష్టం చేశారు. ఎవరైనాచట్టాన్ని చేతిలోకి తీసుకుని అల్లర్లు, గొడవలు సృష్టించినా, సమాజ శాంతి భంగం చేసినా, ప్రజల ప్రాణాలు, ఆస్తులకు హాని కలిగించే చర్యలకు పాల్పడినా వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ శాంతి కమిటీ సమావేశం ముఖ్య ఉద్దేశం జిల్లాలో ఉగాది, రంజాన్, శ్రీరామనవమి, ఇతర పండుగలు ఎలాంటి మతపరమైన వివాదాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించబడిన అంశాన్ని సమీక్షించడం భవిష్యత్తులో కూడా ఇదే వాతావరణాన్ని కొనసాగించ డమేనని ఎస్పీ తెలిపారు. పండుగను పరస్పర గౌరవంతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్ని వర్గాల ప్రజలను కోరారు. సమా వేశంలో పాల్గొన్న హిందూ, ముస్లిం మత పెద్దలు కూడా దీనికి పూర్తి సమ్మతి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీవెంకటేశ్వర్లు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, ఇన్స్పెక్టర్అజాజుద్దీన్, మహబూబ్‌నగర్‌రూరల్ ఇన్స్పెక్టర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీనాయక్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తదితరులు, హిందూ, ముస్లిం మత పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

మహిళా సాధికారతే లక్ష్యం..

- ఉచిత బస్సుతో లక్షలాది మందికి మేలు మహాలక్ష్మి సంబురాలలో కలెక్టర్ కుష్బూ గుప్తా
- మహిళా సంక్షేమానికి పెద్దపీట : మేయర్ గుమ్మాల్ మమత

మహిళలను సన్మానిస్తున్న కలెక్టర్ కుష్బూ గుప్తా, మేయర్ గుమ్మాల్ మమత

మహబూబ్‌నగర్‌బ్యూరో, మార్చి31 ప్రభాతవార్త: మహిళల ఆర్థిక, సామాజిక భద్రత తో పాటు, సాధికారతకు మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణం ఎంతో దోహదపడుతోందని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్ర`మంలో భాగంగా మహబూబ్‌నగర్‌ఆర్టీసీ బస్‌స్టాండ్‌లో మంగళవారం నిర్వహించిన మహాలక్ష్మి ్మ సంబరాలు" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఖుష్బూ గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా 2026 మార్చి 29 నాటికి సుమారు 290 కోట్ల మహిళల –మిగతా4లో..

సమావేశంలో మాట్లాడుతున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి , అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, చైర్ పర్సన్ మాధవి

మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందాం!

వనపర్తి పురపాలికలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి అంచనా బడ్జెట్ రూ. 55.31 కోట్లు

వనపర్తి మున్సిపాలిటీలోని అన్ని ప్రాంతాలకు మౌలిక వసతులు కల్పించేందుకు కౌన్సిల్ పని చేస్తుంది : చైర్ పర్సన్ మాధవి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, మార్చి 31 ప్రభాతవార్త: ప్రజలు ఎంతో నమ్మకంతో కౌన్సిల్ ప్రతినిధులను ఎన్నుకున్నారని అందుకు అనుగుణంగా వనపర్తి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే మేఘా రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి అధ్యక్షతన జరిగిన 2026 ,27వార్షిక బడ్జెట్ సమావేశానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్‌ఖీమ్యా నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వనపర్తి పురపాలికలో 202627 ఆర్థిక సంవత్సరానికి రూ. 55.31 కోట్ల సవరించిన వార్షిక అంచనా బడ్జెట్‌ను వనపర్తి మున్సిపల్ కౌన్సిల్ ఆమోదించింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు బడ్జెట్ వివరాలను సభముందు ఉంచారు. 2025,26 ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనా బడ్జెట్ 53.85 కోట్లు ఉండగా 2026,27 కు రూ.55.31 కోట్లు గా అంచనావేశారు. ఇందులో 10శాతంనిధులు మొక్కలు నాటడం, వాటి సంరక్షణకు గ్రీన్ బడ్జెట్‌గా కేటాయించినట్లు చూపించారు. 1/3 వంతు బడ్జెట్‌ను పురపాలక సంఘంలోని వెనుకబడినప్రాంతాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలు, మైనారిటీ, బలహీన వర్గాలునివసించే ప్రాంతాలు, మురికి వాడల అభివృద్ధికి వాడనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీ రాష్ట్రంలో చూస్తే చాలా వెనుకబడి ఉందని, మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు ఎంతో నమ్మకంతో కౌన్సిల్ సభ్యులను గెలిపించారని, అందువల్ల ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు కలిసి కట్టుగా సమన్వయంతో పనిచేసి వనపర్తి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని సూచించారు. త్వరలోనే ప్రత్యేక మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈలోగా మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖకు సంబంధించిన సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది ఎంతమంది ఉన్నారు, వారు ఎక్కడెక్కడ విధులు నిర్వహిస్తున్నారు అనే వివరాలు సభ ముందు ఉంచాలన్నారు. అమృత్ 2.0 పనుల ప్రస్తుత స్థితిగతులు ఏంటి, విద్యుత్ స్తంభాలు ఎన్ని ఉన్నాయి, వాటి ప్రస్తుత –మిగతా4లో..

నీటి వాటాలో రాజీ పడే ప్రసక్తే లేదు

◆ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, మార్చి 31 ప్రభాతవార్త: కల్వకుర్తి ప్రాంతానికి దక్కాల్సిన నీటి కేటాయింపులో రాజీ పడే ప్రసక్తే లేదని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిపేర్కొన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీశైలంప్రాజెక్టు జలాశయంలోఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్తు ఉత్పత్తి చేస్తుందని, శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం కనిష్ట 20 టీఎంసీలు ఉన్నప్పుడు సాగు, త్రాగునీరు అవసరాలను పట్టించుకోకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్యాయంగా నీటిని వినియోగిస్తుందని ఆయన విమర్శించారు. ఈ విషయంపై పలుమార్లు విన్నవించినప్పటికీ స్పందన లేకపోవడంతో, ఉమ్మడి మహబూబ్‌గర్ జిల్లా రైతులు ప్రజల ప్రయోజనాల కోసం ప్రజాప్రతినిధులు మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యేలు వంశీకృష్ణ రాజేశ్వర్ రెడ్డిలందరం కలిసి శ్రీశైలం వద్దధర్నా కార్యక్రమానికి పిలుపునివ్వడంతో, ఈ హెచ్చరికల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేసిందని పేర్కొన్నారు. కల్వకుర్తి ప్రజల ప్రయోజనాలే తమకు ముఖ్యమని నీటి కేటాయింపుల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. కల్వకుర్తి ప్రాంతానికి నష్టం జరిగితే ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి పోరాడుతుందని, భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృత్తమైతే కఠినంగా ఎదుర్కొంటామన్నారు.

ఆసుపత్రి అభివృద్ధిపై సమీక్ష: కల్వకుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి సంఘ సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఎన్‌హెచ్‌ఎంలో –మిగతా4లో..

అన్‌లైన్ మాటున ఆఫ్‌లైన్ జోరు

- లోపించిన పర్యవేక్షణ, మాఫీయాగా మారిన మైనింగ్ అధికారులు?
- రూ. 5 వేలకు మన ఊరు మన ఇసుక స్టిక్కర్
- వందల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లు.. దుందుభి లూటీ

శాండ్ రీచ్‌ల వద్ద బారులు తీరిన ఇసుక ట్రాక్టర్లు

ఉప్పునుంతల, మార్చి 31 ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఆన్లైన్ ద్వారా ఇసుక రవాణా చేయాలని ఎక్కడ ఎలాంటి పొరపాటు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ మండలంలో కొనసాగుతున్న ఇసుక అక్రమ రవాణా జోరందుకుంది. ఆన్లైన్ మాటున ఆఫ్ లైన్ జోరుగా కొనసాగుతోంది. రూ.5 వేలు స్టిక్కర్ కోసం డబ్బులు దండుకొని ట్రాక్టర్లకు మన ఊరుమన ఇసుక స్టిక్కర్ అంటించుకొని ఇసుక దందా కొనసాగుతోంది. మొల్గర ఉల్పర మధ్య ఉన్న కాజేవే వద్ద వందల సంఖ్యలో ఇసుకను తోడేస్తున్నారు. నిజమైన లబ్ధిదారులు ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకున్న నేటికీ ఇసుక రాక ఇబ్బంది పడుతున్న, మైనింగ్ అధికారులు మాఫియా అధికారులుగా మారారు. వారిష్టానుసారంగా లబ్ధిదారులు ఆన్లైన్ చేసుకున్న వారికి సరఫరా చేయకుండా వారికి ఇసుక మాఫియాదారులు అందజేస్తున్న ముడుపులు దండుకొని ఇసుకను సరఫరా చేస్తున్నారని, అసలు మైనింగ్ అధికారులు ఆన్లైన్ ద్వారా ఎన్ని ట్రాక్టర్ల ద్వారా ఇసుకను సరఫరా చేయాలని ధ్రువీకరించారు. వందల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లు నడుస్తున్న ఎవరు పట్టించుకోకపోవడంతో ఆఫ్లైన్ దారులు ఇష్టానుసారంగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. శాండ్ రీచ్ వద్ద రాత్రి వేళల్లో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసిన ఉపయోగం లేదని చెప్పవచ్చు. పగటివేళలో జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూఇష్టానుసారంగా ఇసుకను తరలిస్తున్నారు. తనిఖీలు మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు. శాండ్ రీచ్‌ల వద్ద విధులు నిర్వహిస్తున్న వారే ఆఫ్‌లైన్ ట్రాక్టర్లను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. తమ ట్రాక్టరు ఆన్లైన్‌లో ఉన్న ఆఫ్లైన్ ట్రాక్టర్లకు త్వరితగతిన ఇసుకను నింపిఅందుబాటులో ఉన్నప్రాంతాలకు తరలిస్తున్నారని ఇసుక ట్రాక్టర్ల యాజమానులు క్లియర్‌గా చెప్పు న్నారు. జిల్లా కలెక్టర్ ఎంత ప్రతిష్టా త్మకంగా తీసుకున్న నిర్ణయాలు క్షేత్రస్థాయిలోని అధికారులు మట్టిలో కలుపుతున్నారని వారు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ఆన్లైన్ ద్వారా తన దూర ప్రాంతాలకు వెళ్లాలని మైనింగ్ అధికారులు ఆదేశి స్తున్నారు. కానీ ఆఫ్లైన్ ట్రాక్టర్ యజమానులు దగ్గరలో ఉన్న ప్రాంతాలలో ఇసుకను అమ్ముకుం టున్నారని వారే స్వయానా ఆరోపిస్తున్నారు. ఇంత తతంగం నడుస్తున్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఉచిత బస్ ప్రయాణంతో అభివృద్ధి దిశగా ఆర్టీసీ

● రూ.290 కోట్లు దాటిన మహిళల ఉచిత బస్సు ప్రయాణాలు ● మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి

మహిళలను సన్మానిస్తున్న మంత్రి డా.వాకిటి శ్రీహరి

మక్తల్ టౌన్, మార్చి 31 ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రారంభించిన తొలి పథకం మహాలక్ష్మి పథకమే అని, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణం చేసిన వెంటనే మహిళలకు ఉచిత ప్రయాణ బస్‌ను సీఎం ప్రారంభించారని, 2023 డిసెంబర్3న రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసిన ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు 290 కోట్లకు పైగా మహిళలు బస్సుల్లో ఉచిత ప్రయాణాలు చేయడంతో రూ.10 వేల కోట్లకు పైగా అదా అయిందని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డా.వాకిటి శ్రీహరి తెలిపారు. మహాలక్ష్మి పథకం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు 290కోట్ల మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించిన సందర్భంగా ఆర్టీసీ ఆధ్వర్యంలో మక్తల్ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా మంత్రికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య పూల మొక్కలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. మహిళలగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని కాపాడేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఉచిత బస్ పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. పుట్టింటికి వెళ్ళాలంటే భర్త, కొడుకును మహిళలు డబ్బు అడిగే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు మహిళలు నయా పైసా ఖర్చు పెట్టకుండా రాష్ట్రంలో ఏపుణ్యక్షేత్రానికైనా వెళ్ళి రావచ్చని, విద్యార్థినిలు, యువతులు పాఠశాలల, కళాశాలకు వెళ్లవచ్చనీ ఆయన స్పష్టం చేశారు. గతంలో ఆర్టీసీ కార్మికులు 56 రోజుల పాటు నిరసన చేసినా, 50 మంది కార్మికులు చనిపోయినా పట్టించుకోలేదని మంత్రి ఎద్దేవా చేశారు. కానీ తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీనీ ఆదుకోవాలని, బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలని సీఎం సంకల్పించి మహాలక్ష్మి పథకం అమలు చేయడంతో నాడు నష్టాల్లో ఉన్న ఆర్టీసీ నేడు ఆదాయం దిశగా దూసుకెళ్తోందని పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం చేసిన మహిళల డబ్బు ప్రభుత్వమే చెల్లించి ఆర్టీసీకి జీవం పోసిందని స్పష్టం చేశారు. నారాయణపేటలో ఇప్పటి వరకు 123 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని వెల్లడించారు. దీంతో నారాయణ పేట జిల్లా మహిళలు రోజుకు రూ.12 లక్షలు ఆదా చేసుకున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం డబ్బు చెల్లించడం ద్వారా ఆర్టీసీ ని బతికించుకోగలిగామన్నారు. ప్రతిపక్షాలు ఉచిత బస్సుపై అవహేళనగా మాట్లాడుతున్నాయని ఇదిసరైన పద్ధతి కాదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలు చాలా డబ్బు ఆదా చేసుకున్నారని మంత్రి తెలియజేశారు. నిజం గడప దాటక ముందే అబద్ధం ఊరు తిరిగి వస్తుందని ప్రతిపక్షాలనుద్యేశించి ఎద్దేవా చేశారు. ఇంటిని నడిపే శక్తి ఉన్న మహిళలు దేనినైనా సాధించ గలరని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరు లను చేయాలనే సంకల్పంతో మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు, పెట్రోల్ బంక్‌ల నిర్వహణ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను ప్రభు త్వం అందిస్తుందని తెలిపారు. ఆర్టీసీ బస్సులను కొనుగోలుకు జిల్లాలోని 11 మండలాల మహిళా సమాఖ్యలకు ప్రభుత్వం రూ.30లక్షల –మిగతా4లో..

వస్తున్నాం..లింగమయ్య

- నేటి నుంచి సలేశ్వరం జాతర ● మూడు రోజులపాటు నిర్వహణ
- కాలినడకన 4కి.మీ. కొండలు గుట్టల్లో ప్రయాణం..
- నాగర్ కర్నూల్, అచ్చంపేట నుంచి ప్రత్యేక బస్సులు
- జాతరకు ఏర్పాట్లు పూర్తిచేసిన అధికార యంత్రాంగం

మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి31 ప్రభాతవార్త: వస్తున్నాం లింగమయ్య అంటూ.. పచ్చని ప్రకృతి వెంట అత్యంత సాహసోపేతంగా సాగే యాత్రకు వేళయింది. తెలంగాణ అమర్నాథ్ యాత్రగా పేరు పొందిన సలేశ్వరం జాతర ఉత్సవాలు నెట్ నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో సలేశ్వరం జాతరకు ప్రత్యేక పేరు ఉన్నది. కాలినడకన నల్లమల అడవిలో ప్రయాణించి కొండల్లో కోనల్లో దాగిన ఆ శివయ్య చెంతకు చేరుకుని పూజలు నిర్వహిస్తారు. ఈ ఏడాది చైత్ర శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఏప్రిల్ 1 నుండి 3 వరకు సలేశ్వరం జాతర జరగనుంది. దట్టమైన నల్లమలఅడవుల్లో..ప్రకృతి ఒడిలో సాగే అద్భుత సాహస యాత్రగా పిలుస్తుంటారు. నాగర్ కర్నూల్ జిల్లా, లింగాల మండలంలోని నల్లమల అభయారణ్యంలో సలేశ్వరం ఉన్నది. ఏటా ఉగాది పండగ తర్వాత వచ్చే చైత్ర పౌర్ణమి సందర్భంగా ఒక్కసారి మాత్రమే ఈ అటవీ మార్గాన్ని భక్తుల కోసం తెరుస్తారు.

ప్రత్యేక బస్సులు: సలేశ్వరం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. అచ్చంపేట డిపో నుంచి 32, నాగర్‌కర్నూల్ డిపో నుంచి 67 ప్రత్యేక బస్సులను సలేశ్వరం జాతరకు –మిగతా4లో..

ఏప్రిల్2న ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక గ్రామ, వార్డు సభలను విజయవంతంగా నిర్వహించాలి

-వీసీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

-పాల్గొన్న జిల్లా కలెక్టర్లు, అధికారులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, వనపర్తి మార్చి 31 ప్రభాతవార్త: ఏప్రిల్ 2వ తేదీన గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభల నిర్వహణపై మంగళవారంహైదరాబాద్ సెక్రెటేరియట్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై సమీక్షించారు. ఈ సందర్భంగాఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ గ్రామ పంచా యతీల్లో గ్రామ సభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభలు, రాష్ట్ర ప్రభుత్వ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రతి గ్రామ పంచాయతీలో మున్సిపల్ పరిధిలో వార్డుసభలను విజయవంతంగా నిర్వర్తిం చాలని అధికారులను ఆయనఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వానికి అను సంధానంగా పనిచేస్తూ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల మధ్యలోకి తీసుకువెళ్లి ప్రజలందరికీ వివరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కఅన్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకుఎలాంటి అసౌకర్యం లేకుండాచర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రతి గ్రామసభ, వార్డు సభకు ప్రజా ప్రతినిధులతో పాటు అన్ని శాఖల అధికా రులు విధిగా హాజరు కావాలని ఆదేశించారు. వివిధ ప్రభు త్వ పథకాల లబ్దిదారుల వివరాలతో కరపత్రం రూపొందించాలని, దానిని కార్యక్రమంలో అందజేయాలని తెలిపారు. ప్రగతి ప్రణాళిక కోసం గ్రామ స్థాయి, వార్డు స్థాయి అభివృద్ధి ప్రాధాన్యతలనుగుర్తించాలని, గ్రామం, వార్డులోఉన్న సమస్యలను గుర్తించాలని, పరిష్కారాలపైచర్చించాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ఇప్పటిదాకా చేపట్టిన పనులు, పురోగతి అంశాల వారీగా ఎన్ని పెండింగ్‌ఫైళ్లు పరిష్కరించారో వివరించాలని పేర్కొన్నారు.

జిల్లాలో గ్రామ సభల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశాం: కలెక్టర్ బాదావత్ సంతోష్

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలోభాగంగా గురువారం ఏప్రిల్ 2వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లాలోని 461 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు, 4 మున్సిపాలిటీల్లో వార్డు సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను జిల్లాలో సమర్థవంతంగా నిర్వర్తించడంతో పాటు ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలు భాగంగా నిర్వహించే గ్రామ సభల ఈ సందర్భంగా వివరించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైనఅత్యవసర ఏర్పాట్లతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ ను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. ఉప ముఖ్యమంత్రికి వివరిస్తూ నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించే గ్రామ సభలకు సర్పంచ్, మున్సిపాలిటీలో చైర్ పర్సన్, ఉప సర్పంచ్, వైస్ చైర్ పర్సన్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సంబంధిత శాఖల అధికారులు, గ్రామ పెద్దలు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత రైతులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులను, వివిధ పథకాల లబ్ధిదారులు హాజరయ్యేలా అధికారుల ద్వారా ఇప్పటికే చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు జీవి శ్యాం ప్రసాద్ లాల్, అమరేందర్, జిల్లా పరిషత్ సీఈఓ దేవా సహాయం, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సభలను విజయవంతం చేయాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి

వ గ్రామ సభలను సమయానుసారం నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలియజేశారు. ఏప్రిల్ 2న నిర్వహించబోయే గ్రామ సభలు, మున్సిపల్ వార్డుల్లో సభల నిర్వహణ విధి విధానాలపై మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లు, అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లడుతూ గ్రామ సభలు, మున్సిపల్ సభలు పండగ వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని, గ్రామ సభల్లో ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఏప్రిల్ 2న గ్రామ, మున్సిపల్ సభలను పండగ వాతావరణములో సజావుగా నిర్వహించేందుకు ఇప్పటికే అధికారులకు బాధ్యతలు అప్పగించి తగిన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్, జడ్పీ సిఈఒ యాదయ్య, సిపిఓ హరికృష్ణ, డిపిఓ రఘునాథ్ రెడ్డి , జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.సాయినాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అఖండ సంకీర్తనల పారాయణం

నవాబుపేట,మార్చి 31 ప్రభాతవార్త : వేపూరు హనుమద్దాసుల 500 సంకీర్తన పారాయణం మంగళవారం మండల పరిధిలోని దయాపంతలపల్లిలో వేపూరు హనుమద్దాసుల గుడిలో అంగ రంగ వైభవంగా ప్రారంభించారు. మండల పరిధిలోని పలు గ్రామాల నుండి భక్తులు భజనపరు లు అధిక సంఖ్యలో పాల్గొని ఉదయం 11 గంటలకు సంకీర్తనలను ప్రారంభించడం జరిగింది. 500 సంకీర్తన ప్రయాణం మూడు రోజులుగా సగం ఉందని ఎవరైనా పాల్గొని భజన కార్యక్ర మంలో పాల్గొనవచ్చని, కార్యక్రమం మేనేజ్మెంట్ భక్తుడు రాఘవేందర్ చారి తెలిపారు. ఉదయం పలు కార్యక్రమాలను గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు చుట్టుపక్కల గ్రామాల భక్తుల సమక్షంలో నిర్వహించి గణపతి పూజతో మొదలుపెట్టి సంకీర్తనల పారాయణం చేశారు. అనంత రం భజన భక్తులకు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దయా పంతులపల్లి ప్రజా ప్రతినిధులు నాయకులు, కుమార్ సింగిల్ విండో చైర్మన్ మాడెమోని నర్సింలు, రాఘవేందర్ చారి, మెండే ఆంజనేయులు, దశరథం గోపాల్ గౌడ్ మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

సిటిజన్ విజిలెన్స్‌మానిటరింగ్ కమిటీ కన్వీనర్‌గా శాంతయ్య

నవాబుపేట, మార్చి 31 ప్రభాతవార్త : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను పకడ్బందీగా అమలు చేయాలని ఎసీ, ఎస్టీ సిటిజన్ విజిలెన్స్ కమిటీ సభ్యులు అన్నారు. మండల కేంద్రంలోని పాత గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం దళిత బహుజన శ్రామిక యూనియన్, పౌరసంస్థ ల ఆధ్వర్యంలో మండల అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సిటిజన్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ కన్వీనర్ గా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాదాసు శాంతయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని డి బి.యస్.యూ నాయకులు ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. కో కన్వీనర్లుగా దళిత బహున శ్రామిక యునియన్ నాయకులు శ్రీనివాస్ మాదిగ, జనజాగృతి నాయకులు ఆంజనేయులు, లంబడి హక్కుల పోరాటసమితి నాయకులు పాం డు, సఫాయి కర్మచారి ఆందోళన్ శంకర్, జర్నలిస్ట్‌లు వెంకటయ్య, శేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారని ఆయన తెలిపారు. ఈ కమిటీ అట్రాసిటీ చట్టం ను పూర్తి స్థాయిలో అమలు చేయుటకు పని చెయ్యాలని సమావేశం లో ఆయన తెలిపారు. వార్డు మెంబెర్స్ సంఘం నాయకులు శేఖర్, రైతు సంఘం నాయకులు మునేశ్, దళిత బహుజన శ్రామిక యూనిన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొంగళ్ళ శాంతయ్య, డిబిఎస్‌యూ నాయకులు కొనింటి బాలయ్య, కృష్ణ తదితరులున్నారు.

చదువుతో పాటు సేవా భావం అవసరం

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్

నారాయణపేట,మార్చి 31 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా పరిధిలోని జాజాపూర్ గ్రామంలో చిట్టెం నర్సిరెడ్డి ప్రభుత్వ డిగ్రీకళాశాల జాతీయ సేవాపథకం ఎన్ఎస్ఎస్ యూనిట్1 ఆధ్వర్యంలో గత వారం రోజులుగా కొనసాగిన వేసవి కాల ప్రత్యేకశిబిరం మంగళవారం ఘనంగా ముగిసింది. ఈసందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామా జిక సేవలో కూడా ముందుండాలని పిలుపునిచ్చారు. శిబిరం సందర్భంగా గ్రామంలో వివిధ ప్రాం తాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం అవగాహన ర్యాలీలు నిర్వహించడం, పాఠశాల పరిసరాల్లో చెత్తను తొలగించడం వంటి కార్యక్రమాలు విజయ వంతంగా నిర్వహించామని పేర్కొన్నారు. శిబిరం నిర్వహణలో భాగంగా వాలంటీర్లకు వసతి సౌకర్యం కల్పించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతికి, గ్రామ ఉపసర్పంచ్‌లకు కార్యక్ర మం విజయవంతానికి సహకరించిన ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా. ప్రవీణకి, కళాశాల ప్రిన్సి పాల్, చైర్మన్ డా.మెర్సీ వసంతకి ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

అందరి సహకారంతో గ్రామాభివృద్ధి చేపడుతా

సర్పంచు బొదనపల్లి రమేష్ రెడ్డి

ఉప్పునుంతల,మార్చి 31 ప్రభాతవార్త : ప్రజా సమస్యలపై, గ్రామంలో నెలకొన్న సమస్యలను పరి ష్కరించేందుకు అందరి సహకారం అవసరమని గ్రామ సర్పంచ్ బొదనపల్లి రమేష్ రెడ్డి పిలుపుని చ్చారు. మంగళవారం మండలంలోని దాసరపల్లి గ్రామం లో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవ రణలో గ్రామ సర్పంచు బొదనపల్లి రమేష్ రెడ్డి గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలపై వార్డుల వారిగా చర్చించారు. వచ్చే రెండు నెలల పాటు మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు సలహాలు అందించారు. గ్రామంలో డ్రైనేజీలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా చేయాలని, విద్యుత్ దీపాలు వేలుగని ప్రాంతంలో వెంటనే పునరుద్ధరించాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సర్పంచ్ సూచించారు. గ్రామంలో ఆశా వర్కర్ల సమస్యలు, గ్రామపంచాయతీ సిబ్బంది పనితీరుపై చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించడమే తమ లక్ష్యమని, సమస్యల పరిష్కరించే భాగంలో వార్డు సభ్యులు ,గ్రామస్తులు సహకరించాలని కోరారు. గ్రామంలో ఏర్పడుతున్న సమస్యల పట్ల ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. గ్రామసభలో గ్రామ సర్పంచ్ బొదనపల్లి రమేష్ రెడ్డి తోపాటు ఉప సర్పంచ్ పొన్న గంటి శంకర్, పంచాయతీ కార్యదర్శి పవన్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ యాక్షన్ ప్లాన్ పథకాలకు దరఖాస్తుల స్వీకరణ

గద్వాల మార్చి31,ప్రభాతవార్త : ఎస్సీ యాక్షన్ ప్లాన్ (ఫేస్ 2) పథకాల నమోదుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నుషిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 202526 సంవత్సరానికి గాను షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘాల ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను ఓబిఎంఎంఎస్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా సమర్పించడంతో పాటు రెండు సెట్ల జిరాక్స్ కాపీలను సంబంధిత మండల కేం ద్రాలలో అందజేయాలన్నారు. బ్యాంక్ లింకేజ్ ఉన్న పథకాల కింద రవాణా విభాగంలో రెండు చక్రాల వాహనాలు, నిజు మూడు చక్రాల వాహనాలు(గూడ్స్/ ప్యాసింజర్) వ్యవసాయ పథకాల కింద సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్ సెంటర్ మరియు పశు సంవర్ధక పథకాలు కింద పాడిపశువులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. పై పథకాలకు అర్హత కలిగిన ఎస్సీ నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే లక్ష్యాలను ఏర్పరచుకోవాలి.

ఇంటర్మీడియట్లో అడ్మిషన్ల పెంపుకు కృషి చేయాలి

ఆత్మకూర్ మార్చి 31, ప్రభాతవార్త : 2026 ,27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో అడ్మిషన్ల పెంపు కోసం ఉపాధ్యాయ బృందం కృషి చేయాలని వన పర్తి జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అంజయ్య ఆదేశించారు. మంగళవారం రోజు మున్సిపల్ కేం ద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సర కాలం గా ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సంబంధించి మంచి ఫలితాలు సాధించడం అభినందనీయమని అందులో భాగంగానే ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు పూర్తయిన నేపథ్యంలో ఉపాధ్యాయ బృందం కృషి అభినందనీయమన్నారు. కళాశాలలో పలు రికార్డులను పరిశీలించిన అనంతరం ఇంటర్మీడియట్ అధికారి అంజయ్య సంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న విద్యా సంవత్సరంలో ప్రైవేటు కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య పెంపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వం పేద విద్యార్థిని విద్యార్థులకు అందజేస్తున్నటువంటి పథకాలను విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పడమే కాకుండా ప్రభుత్వ కళాశాలలో చేర్పించేందుకు వేసవికాలం సెలవుల్లోనే ఉపాధ్యాయ బృందం చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భాగ్య వర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం టీజే విశ్వేశ్వర్, సునయన, వాసవి, రాఘవేందర్ తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

ప్రారంభమైన వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు

కోయిలకొండ నుంచి దేవాలయం వరకు సాగిన స్వామివారి శోభాయాత్ర

కోయిలకొండ మార్చి 31, ప్రభాతవార్త : మండల కేంద్రమైన కోయిలకొండకు మూడు కిలోమీటర్ల దూరంలో గల ఆచార్యా పూర్ గ్రామ శివారులో అతిపెద్ద ఎత్తయిన ఏకశిలా పర్వతంపై వీర భద్ర స్వామి స్వయంభుగా వెలిశాడు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి అత్యంత వైభవపేతంగా ప్రారంభమ య్యాయి. స్వామి వారి శోభాయాత్ర మండల కేంద్రమైన కోయిలకొండ నుంచి వీరభద్ర స్వామి దేవాలయం వరకు వైభవంగా కొనసాగింది. అలంకార ప్రాయంగా తీర్చిదిద్దిన పల్లకి సేవలో స్వామివారిని భాజా భజంత్రీలతో, ఆట పాటలతో, పోతురాజుల విన్యాసాలతో వీరభద్ర స్వామిని ఊరేగిస్తూ స్వామి వివేక నంద చౌరస్తా వరకు చేరుకోవడంతో అక్కడ భక్తజనంతో పులకించిపోయింది. మండు తున్న ఎండలను సైతం లెక్కచేయకుండా భక్తజనం పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి సేవలో తరించిపోయారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్త జనానికి మరికల్ గ్రామానికి చెందిన వ్యాపారవేత్త శివకుమార్ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి సైతం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త తమ్మలి విజయ్ కుమార్, పూజారులు తమ్మలి వీరన్న, తమ్మలి రాజేశ్వర్, దిలీప్ శర్మ, భరత్ కుమార్, రాము, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

శోభయాత్రలో స్వామివారు

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- **పార్టీలకతీతంగా అభివృద్ధికి పాటుపడండి**
- **భూత్పూర్‌లో లబ్ధిదారులకు చెక్కులు**

పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్

భూత్పూర్, మార్చి 31,ప్రభాతవార్త : రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకతీతంగా అర్హులైనవారంది రికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తోందని దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు ప్రభు త్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, పథకాల అమలులో పార్టీలకతీ తంగా కలిసొచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. మంగళ వారం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని కెఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో అర్హు లైన 132మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు రు.కోటి 32లక్షల 15వేల312 విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. అ

కల్యాణలక్ష్మి,షాదీముబారక్ లబ్ధిదారులకు
చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి

నంతరం ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ మహిళా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మహిళల ఆర్థిక స్వావ లంభన కోసం ఆహర్నిశలు కృషిచేస్తోందని పేర్కొన్నారు. మహిళా అభ్యున్నతికి తమ ప్రభుత్వం పాటుపడుతోందని చెప్పారు. అరవయ్యేళ్ల దాటిన ప్రతి వృద్ధుడికి ఇందిరమ్మ బీమా పథకాన్ని నూతనంగా ప్రవేశపెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో సభ్యుల ఆమోదంతో తీర్మానాలు చేశారని, వ్యక్తి మరణిస్తే రు,లక్షలు వారి కుటుంబ పెద్దకు అందించేందుకు చట్టాన్ని రూపొందిస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు మధ్యాహ్న భోజనంతో పాటు పాఠశాలల్లో ప్రతీ ఉదయం బ్రేక్‌ఫాస్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ తహశిల్దార్ కిషన్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ ముడావత్ బాలకోటి, వైస్ చైర్‌పర్సన్ లిక్కి సూర్యకళ, మండల కాంగ్రెస్ అధ్యక్షు డు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు మలిశెట్టి వెంకటేష్(కొత్తమొల్గర), మాసగౌడ్(కప్పెట), రమేష్(వెల్కిచర్ల), తారునాయక్(భట్టుపల్లి-ఏవీఆర్‌కాలనీ తండా)లతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్యావత్ లాల్య(3వ వార్డు), కెంద్యాల పద్మ(5వ వార్డు), చంద్రకళ(9వ వార్డు)లతో పాటు పార్టీ నాయకులు హరియా నాయక్, మెల్గర నర్సింహులు, పల్లె రాంరెడ్డి, రఘుపతిరెడ్డి, కెంద్యాల మశ్చం దర్, కెంద్యాల నరేందర్, కెంద్యాల రాజేష్‌కుమార్, మట్టి ఆనంద్, బోరింగ్ నర్సింహులు, గడ్డం ఎల్లప్ప, గడ్డం యాదయ్య, రవీందర్‌రెడ్డి, తమన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు అందజేయాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశం....

ఆత్మకూర్ మార్చి 31, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా పేదలకు నిర్మిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు లకు సకాలంలో బిల్లులు చెల్లించేందుకు అధికారులు యుద్ధ ప్రాతి పదికన చర్యలు చేపట్టాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆత్మకూరు మండలం లోని బాలకృష్ణపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను కలెక్టర్ సందర్శించే పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యా లు చోటుచేసుకునియ్యకుండా ఇసుక పంపిణీ తో పాటుగా అన్ని రకాల చర్యలు తీసుకునేందుకు అధికారులు ఎప్పటికప్పుడు గ్రామా లలో పర్యటనలు కొనసాగిస్తూ ఇంటి నిర్మాణాలను సత్వరమే పూర్తి చేయాలని ఆయన సూచించారు. లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపుల విషయంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే చట్టప రమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. గ్రామం లోని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులతో నేరుగా కలెక్టర్ మాట్లాడు తూ అధికారులు సరైన సమయానికి బిల్లులు చెల్లింపులు జరుగు తున్నాయి అంటూ తెలుసుకోవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచే సింది. అనంతరం మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్వహిస్తున్న దయాలసిస్ కేంద్రా న్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి సందర్శించి ఏర్పాట్లను పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ నేరుగా దయాలసిస్ రూములతో

ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

మాట్లాడుతూ పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో దయాలసిస్ చేయించుకోవాలంటే వనపర్తి, గద్వాల ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని ప్రస్తుతం ఆత్మకూరు పట్టణంలో ఏర్పాటు చేసిన దయాలసిస్ కేంద్రం ద్వారా తమకు సేవలు అందుతున్నా యని రోగులు చెప్పడం విశేషం. దయాలసిస్ కేంద్రానికి సంబంధించి ఎటువంటి అసౌకర్యం లేకుండా రోగులకు సపర్యాలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంబడి జిల్లా హౌసింగ్ పేడి విఠోబా, ఆత్మకూర్ తాసిల్దార్ జేకే మోహన్, ఎంపీడీవో శ్రీపాదు తదితరులతో పాటుగా పలువర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

పోలీస్‌శాఖలో అందించిన సేవలు అభినందనీయం : జిల్లా ఎస్పీ

నారాయణపేట, మార్చి 31 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా దామరగిద్ద పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహి స్తున్న కె.బాలప్ప పదవి విరమణ చేసిన సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా.వినీత్ ఆయనను శాలువా, పూ లమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సం దర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో పదవి విరమణ అనేది ప్రతి ఒక్కరికీ తప్పనిసరి ప్రక్రియ అని పేర్కొన్నారు. కాని స్టేబుల్ స్థాయి నుంచి హెడ్ కానిస్టేబుల్ వరకు 35 సంవత్సరాల పాటు అంకితభావంతో పోలీస్ శాఖకు సేవలందించిన కె బాలప్ప సేవలు అభినందనీయమని తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్ర తల పరిరక్షణలో ఆయన పోషించిన పాత్ర ప్రశంసనీయమని కొని యాడారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకో వాలని సూచించారు. అలాగే ఆయనకు రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు (బెనిఫిట్స్) త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని కార్యాలయ సిబ్బందికి ఆదేశించారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బం దులు ఎదురైనా పోలీస్ శాఖ పూర్తి అండగా ఉంటుందని, అవస రమైతే నేరుగా తనను సంప్రదించవచ్చని ఎస్పీ భరోసా ఇచ్చారు .కె .బాలప్ప 1992 బ్యాచ్‌లో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరి,

పదవి విరమణ పొందిన కానిస్టేబుల్ కె.బాలప్పను సన్మానిస్తున్న సిబ్బంది

పీసీ నుంచి హెడ్ కానిస్టేబుల్ హోదా వరకు పదోన్నతులు పొం దుతూ మొత్తం 10 పోలీస్ స్టేషన్లలో 35 సంవత్సరాల పాటు సేవలందించి, దామరగిద్ద పోలీస్ స్టేషన్ నుండి పదవి విరమణ పొందారు. ఆయనకు భార్య మణెమ్మ, నలుగురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నల్లపు లింగ య్య, మహేష్, ఆర్ఐ విజయ్ భాస్కర్, ఎస్ఐలు రాజు, నరేష్, డీపీఓ సీనియర్ అసిస్టెంట్ అశోక్, అల్లుడు శివ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కేర్ సందర్శనలో

శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

ఉప్పునుంతల, మార్చి 31 ప్రభాతవార్త : మెడికల్ కేర్ సందర్శన కార్యక్రమంలో మంగళవారం పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించారు. వృత్తివిద్య కోర్సులో భాగంగా విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేందుకు మెడికల్ కేర్ కార్యక్రమంలో భాగంగా మెడికల్ కళాశాలను సందర్శించారు. విద్యార్థులు వైద్య కళాశాలలోని ప్రతి విభాగాన్ని నిశితంగా పరిశీలించారు. ఆనాటమీ మ్యూజియంలో మానవ శరీర నిర్మాణం, వివిధ అవయవాల పనితీరును ప్రయోగాత్మక నమూనాల ద్వారా తెలుసుకున్నారు. మైక్రో బయాలజీ, పాథాలజీ ల్యాబ్స్‌లో వివిధ రకాల బ్యాక్టీరియా, వైరస్ ల గుర్తింపు, రక్త పరీక్షలు నిర్వహించే విధానాన్ని మెడికల్ కళాశాల వైద్యులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. బయో కెమిస్ట్రీ ల్యాబ్‌లో శరీరంలోని రసాయన మార్పులు, మందుల ప్రభావం గురించి అవగాహన కల్పించారు. లైబ్రరీ, లెక్చరర్ హాల్లో వైద్య విద్యార్థులు చదువుకునే పుస్తకాలను, డిజిటల్ తరగతి గదులను సందర్శించి వైద్య విద్య గురించి ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అనంతరం ఈ పర్యటనలో భాగంగా వైద్య కళాశాల ప్రొఫెసర్లు, వైద్యులు, విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. రోగులకు అందించే అత్యవసర చికిత్సలు, ప్రథమ చికిత్స ప్రాముఖ్యత, హాస్పిటల్ మేనేజ్మెంట్ తదితర అంశాలపై తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజస్వ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి

నాగర్ కర్నూల్ మెడికల్ కళాశాలను
సందర్శించిన ఉప్పునుంతల హైస్కూల్ విద్యార్థులు

మాట్లాడుతూ పుస్తకాలలో చదువుకున్న విషయాలకు, ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో చూడడం ద్వారా విద్యార్థులకు వైద్య వృత్తిపై గౌరవం, ఆసక్తి పెరుగుతుందని అన్నారు. దీంతో విద్యార్థులలో భవిష్యత్తులో ఉత్తమ వైద్యులుగా మారాలని భావన వారిలో కలుగుతుందన్నారు. ఈ మెడికల్ కేర్ సందర్శన కార్యక్రమంలో పాఠశాల రాజస్వ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు నీలం శ్రీధర్, పోకల సతీష్, శ్యాంసుందర్ గౌడ్, అజ్మతుల్లా, శ్రీనివాసులు, మల్లారెడ్డి, లక్ష్మణ్, రాజ వర్ధన్ రెడ్డి, శ్యామల గౌరి, బిల్కిస్, కవిత, వృత్తి విద్యా ట్రైనర్లు జ్యోతి, అంజన్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

పంటల వైవిధ్యకరణపై రైతు అవగాహన సదస్సు...

గద్వాల మార్చి 31, ప్రభాతవార్త : ప్రొఫెసర్ జయశంకర్ తెలం గాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ రైతు విజ్ఞాన కేం ద్రం జోగులాంబ గద్వాల జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం నాడు "పంటల వైవిధ్యీకరణ అంశంపై రైతులకు ప్రత్యేక అవగాహన స దస్సు నిర్వహించారు. గద్వాల మండల పరిధిలో పూడూరు గ్రామం లో రైతు వేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మధుశేఖర్ మాట్లాడుతూ,.. రైతు లు సాంప్రదాయ పద్ధతుల్లో ఒకే రకమైన పంటలు వేయడం వల్ల నేల సారం తగ్గి దిగుబడులు పడిపోతున్నాయని వ్యక్తం చేశారు. ఒకే పంటకు బదులుగా పప్పు ధాన్యాలు, నూనె గింజలు సాగు చేయడం వల్ల నేలలో నత్రజని శాతం పెరిగి భూమి సారవంతమ వుతుందని వివరించారు. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమ స్యలను ప్రశ్నావళి ద్వారా సేకరించారు. ప్రధానంగా కోతులు, అడవి పందుల బెడద, నీటికొరత, కూలీల లభ్యత లేకపోవడం, రవాణా సౌకర్యాల కొరత వంటి కారణాల వల్ల రైతులు పంట మార్పిడికి మొగ్గు చూపడం లేదని గుర్తించామన్నారు. అపరాల సాగువిస్తీర్ణం పెంచేందుకు ప్రభుత్వ పరంగా అందాల్సిన ప్రోత్సాహకాలు, మార్కెటింగ్ సదు పాయాలపై రైతులకు అవగాహన కల్పించారు. పట్టణ ప్రాంతాలకు సమీపంలో ఉన్న రైతులు కూరగాయలు, పూల సాగు వైపు మళ్లడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ, తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించే మెళకువలను సూచించారు. ఈ సదస్సులో గద్వాల వ్యవసాయ అధికారి ప్రతాప్ కుమార్, ఏ ఈ ఒ రవికుమార్ రైతులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త మధుశేఖర్

విద్యార్థులు దేశ భవితకు పునాదులు

పాఠశాల వార్షికోత్సవంలో సర్పంచ్ గీతారాణి,ఎస్ఐ విక్రమ్

మాట్లాడుతున్న ఎస్సై విక్రమ్

నవాబుపేట, మార్చి 31 ప్రభాతవార్త : విద్యార్థులు దేశ భవితకు పునాదులు అని సర్పంచ్ గీతారాణి, ఎస్ఐ విక్రమ్ అన్నారు. నవాబ్‌పేట్ మండల కేంద్రంలోగల సిద్ధార్థ పాఠశాల వార్సికో త్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు నర్సరీ చిన్నా రుల అమ్మపాడే జోల పాట చూపరులను కంటతడి పెట్టేలా చేశాయి. కార్యక్రమ సమయంలో ప్రాంగనమంత విద్యార్థులు కేరింతలతో సందడి చేశారు. అనంతరం విద్యార్థులకు ప్రతిభా సర్టిఫికెట్లు సర్పంచ్ గీతారాణి, ఎస్ఐ విక్రమ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గీతారాణి, ఎస్సై విక్ర మ్, పాఠశాల ప్రిన్సిపల్ డి. రూపాభాను, డైరెక్టర్ భానుప్రతాప్, అసోషియేషన్ లీగల్ అడ్వయిజర్ బెక్కెం జనార్ధన్, జిల్లా అధ్యక్షులు ప్రతికర్, సెక్రటరి. అంజి రెడ్డి, రాంచంద్ర అతహార్, సహెబ్ హుస్సేన్ విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ

విద్యార్థులకు కళ్లద్దాలు అందజేస్తున్న దృశ్యం

చిన్నచింతకుంట, మార్చి 31 ప్రభాతవార్త : మండలంలోని లాల్ కోట జడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు గతంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కంటి పరీక్షల్లో దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా ఆర్‌బిఎస్‌కె బృందం ద్వారా విద్యార్థులకు కళ్లద్దాలను అంద జేశారు. శరీరంలో అతి ముఖ్యమైన కళ్ళను జాగ్రత్తగా చూసుకో వాలని అందుకే ప్రభుత్వ పాఠశాలలో కంటి వైద్య పరీక్షలు నిర్వ హించామని మండల విద్యాధికారి మురళీకృష్ణ తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గోపాల్, ఉపసర్పంచ్ రవికుమార్, ఆర్బిఎస్ కెబృందం సభ్యులు డా.తన్వీర్, డా.సుధా, అనీస్ బే గం, గౌసియా బేగం, మురళి తో పాటు గ్రామ కార్యదర్శి రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న మొక్క జొన్న పంట పరిశీలన

వెల్టూర్ లో దెబ్బతిన్న మొక్క జొన్న
పంటను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్

ఉప్పునుంతల, మార్చి 31 ప్రభాతవార్త: సోమవారం సాయం త్రం ఆకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్క జొన్న పంటను మంగళ వారం మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ నాయక్ పరిశీ లించారు. మండలంలోని వెల్టూర్, తాడురు గ్రామాల్లో వర్షం తో పాటు ఈదురు గాలులు బలంగా రావడంతో చేతికందిన మొక్క జొన్న పంట దెబ్బతిందని రైతులు వాపోయారు. ప్రాథమిక అం చనా ప్రకారం వెల్టూర్‌లో 10ఎకరాలు, తాడురులో 8 ఎకరాలు దెబ్బతిందని, దెబ్బతిన్న మొక్కజొన్న వివరాలు తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ పేర్కొన్నారు. దెబ్బతిన్న మొక్కజొన్న పం టను పరిశీలించిన వారిలో మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్, వెల్టూర్ సర్పంచ్ చింతోజు వెంకటేష్, మండల విస్తీర్ణ అధికారి చిన్యా నాయక్, మాజీ ఎంపిటిసి సర్వేశ్వర్ ఉన్నారు.

పోతుగుట్టతండాలో సీసీ రోడ్డు

పనులు ప్రారంభించిన సర్పంచి సంజీవరెడ్డి

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచి సంజీవరెడ్డి

భూత్పూర్,మార్చి 31,ప్రభాతవార్త : భూత్పూర్ మండలం హస్నాపూర్ శివారు తండా పోతుగుట్టతండాలో రు.మూడున్నర లక్షల వ్యయంతో నిర్మించే 200మీటర్ల సీసీ రోడ్డు పనులను హస్నాపూర్ సర్పంచి తాళ్ళగడ్డ సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండన్న, సునీత రవినా యక్, తిరుపతయ్య, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాధ్వర్ గ్రామంలో సీసీ రోడ్డు ప్రారంభం

ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న మంత్రి వాకిటి శ్రీహరి

గ్రామాన్ని అభివృద్ధి పరుస్తా ; గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి

మక్తల్ టౌన్, మార్చి 31 ప్రభాతవార్త : మక్తల్ మండలంలోని మాధ్వర్ గ్రామంలో గ్రామాభి వృద్ధికి దారితీసే కీలక కార్యక్రమం మంగళవారం జరిగింది. రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి కోటి రూపాయల నిధులతో నిర్మాణానికి సీసీ రోడ్డును ఘనంగా ప్రారంభించారు. ఎన్నారై, ఈజీఎస్ నిధులతో మాధ్వర్ గ్రామం నుంచి శ్రీ గట్టు తిమ్మప్ప దేవస్థానం వరకు సుమారు ఒక కిలోమీటర్ మేర ఈ రహదారి నిర్మించాల్సి ఉంది. గత ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలు దేవస్థానం వరకు సీసీ రోడ్డును నిర్మించాలని కోరగా, ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మంత్రి ప్రారంభించడం విశేషం. స్థానిక సర్పంచ్ డా శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మంత్రి కొబ్బరికాయ కొట్టి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తన ప్రాధాన్యతగా భావిస్తున్నానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగించి మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరుస్తానని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సర్పంచ్ డా. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మాధ్వర్ గ్రామ అభివృద్ధికి మంత్రి చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ ప్రశంసనీయమని, భవిష్యత్తులో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తమ వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బికెఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, మక్తల్ మార్కెట్ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మణ్, రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, మున్సిపల్ చైర్మన్ మానస హనుమంతు, చంద్రకాంత్ గౌడ్, గాయత్రి అనిల్ సంతోష్ రెడ్డి, రాజేశ్వరరావు, డా. ఆశప్ప, రామకృష్ణ (ఆర్.ఎం.పి), బొంబాయి శంకరప్ప, సక్రమొల్ల నరసింహులు, వడ్ల సత్యప్ప, వెంకటేష్ గౌడ్, వ్యట సొరప్ప, వార్డ్ మెంబర్ బాట నరసింహులు తదితరులు గ్రామ యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మంత్రికి అభినందనలు తెలియజేశారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

విద్యార్థులకు మంత్రి వాకిటి శ్రీహరి ఘన సన్మానం

ఆత్మకూర్ మార్చి 31, ప్రభాతవార్త : మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ కోచింగ్ సెంటర్ ద్వారా తెలంగాణ గురుకుల పాఠశాలకు ఎంపికైన 16 మంది విద్యార్థిని విద్యార్థులను రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి మంగళవారం రోజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ ప్రభుత్వ హయాంలో కొనసాగుతున్న గురుకుల పాఠశాలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా తమ ప్రతిభను చాటేందుకు కృషి చేయాలని అందుకు తగినట్లుగా ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లవేళలా తాను సిద్ధంగా ఉంటానని మంత్రి విజ్ఞప్తి చేశారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఆత్మకూరు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు తమ వంతు సహకారంగా శిక్షణలో అత్యధిక గురుకుల సీట్లు సాధించడం ఆత్మకూరు పట్టణానికే గర్వకారణం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి, వైస్ చైర్పర్సన్ నల్లగొండ శ్రీనివాసులు ,ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా , కోచింగ్ సెంటర్ నిర్వాహకులు మీర్జా అన్వర్ బేగ్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పీజీ ఫలితాలు వెంటనే విడుదల చేయాలి: ఏబీవీపీ

మహబూబ్‌నగర్, మార్చి 31, ప్రభాతవార్త: పోస్ట్ గ్రాడ్యుయేషన్ పరీక్షల ఫలితాలను విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పాలమూరు యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో పరీక్షల ఫలితాల విడుదలలో జరుగుతున్న ఆలస్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వైస్ ఛాన్స్‌లర్ ప్రొ॥ జి.ఎన్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్టేట్ జాయింట్ సెక్రటరీ నరేష్ తేజ మాట్లాడుతూ ఫలితాల ఆలస్యంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, యూజీసీ నిబంధన ప్రకారం పరీక్షల ఫలితాలు 45 రోజుల్లో రావాలి. కానీ ప్రతి సంవత్సరం పరీక్ష ఫలితాలు ఆలస్యంగానే వస్తున్నాయని ఆరోపించారు. ఇందువలన విద్యార్థుల భవిష్యత్తుపై ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు ప్రభావితమవుతున్నాయని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో ఇలాంటి ఆలస్యాలు పునరావృతం కాకుండా యూనివర్సిటీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ యూనివర్సిటీ అధ్యక్షుడు రవితేజ, కార్యదర్శి రవి కిషోర్, ఉపాధ్యక్షులు హరి కృష్ణ, శివ మార్తాన్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి: సీఐ

మద్దూరు, మార్చి 31 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీసు శాఖ చేపట్టిన అవగాహన కార్యక్రమం మూడో విడతలో భాగంగా మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీసు అధికారి డా. వినీత్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ సైదులు, మద్దూరు ఎస్సై విజయ్ కుమార్ పాల్గొని ప్రజలకు, వాహనదారులకు రహదారి నియమాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు నాణ్యమైన తల రక్షణ కవచం ధరించడం ద్వారా ప్రమాద సమయంలో తలకు గాయాలు తగ్గి ప్రాణాలను రక్షించుకోవచ్చని తెలిపారు. వెనుక కూర్చునే వ్యక్తి కూడా తల రక్షణ కవచం ధరించడం అంతే అవసరమని పేర్కొంటూ, మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, వాహనం నడుపుతూ చేతి దూరవాణి వినియోగం వంటి నిర్లక్ష్య చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని హెచ్చరించారు. రహదారి నియమాలను పాటించడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజలు తమ కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని రోడ్డు భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ సురక్షిత ప్రయాణాన్ని అలవాటు చేసుకోవాలని సీఐ సైదులు ఎస్సై విజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానికులు, వాహనదారులు పాల్గొని అవగాహన పొందారు.

న్యాయం చేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం

కేటిదొడ్డి మార్చి 31, ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా, కేటి దొడ్డి గ్రామానికి చెందిన నిరుపేద దళితుడైన అసలు నరసింహులు కు చెందిన "మూడు ఎకరాల" విలువైన భూమిని అదే గ్రామానికి చెందిన కేటిదొడ్డి గ్రామానికి చెందిన "చాకలి వెంకటేష్ "అనే వ్యక్తి కబ్జా చేసుకుని నిరుపేద కుటుంబానికి చెందిన అసలు నర్సింహులు కు అన్యాయం చేస్తున్నాడు. వెంటనే భూమిని అసలు నర్సింహులుకు తిరిగి ఇవ్వకపోతే ఏప్రిల్ 14 వ తారీఖు తర్వాత పెద్ద ఎత్తున కేటిదొడ్డి గ్రామానికి కదిలి భీమ్ ఆర్మీ నీలి జెండాలు పాతుతామని భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మాచర్ల ప్రకాష్ హెచ్చరించారు. ఈ విషయాన్ని తహశీల్దార్ కరుణాకర్ కి బాధితుడు అసలు నర్సింహులు తో వినతి పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ,ఎస్సీ ఎస్టీ మంత్రి ఎస్సీ ఎస్టీ కమిషన్ దళితుడైన అసలు నర్సింహులు కు న్యాయం చేయాలని లక్షలాదిమంది దళితులు అండగా ఉండాలని మాచర్ల ప్రకాష్ కోరారు. న్యాయం జరగని పక్షంలో కచ్చితంగా దళితుడి భూమి దళితులకు దక్కేలా న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇంచార్జీ మాచర్ల ప్రకాష్, అసలు నర్సింహులు తదితరులు ఉన్నారు.

కొత్త సూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలు వెలకట్టలేనివి

ఉచిత మజ్జిగ,అంబలి కేంద్రం ప్రారంభించిన మంత్రి

మక్తల్ టౌన్,మార్చి 31 ప్రభాతవార్త : మక్తల్ పట్టణంలో కొత్తసూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 28వ సంవత్సర వార్షిక మజ్జిగ అంబలి కేంద్రంను మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక డెయిరీ క్రీడా మత్స్య శాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి చేతుల మంగళవారం ప్రారంభించారు. కొత్త సూర్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో సోదరులు కొత్త శ్రీనివాస్ గుప్తా, కొత్త జగదీశ్ గుప్తా, కొత్త నర్సిములు గుప్తా, డా. కిరణ్ తదితరుల సమక్షంలో కొత్తసూగయ్య, రత్నమ్మ చిత్రపటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, ప్రజలకు ఉచిత మజ్జిగ, అంబలి కేంద్రంను ప్రారంభించారు. గత 27 సంవత్సరాల నుంచి అంబలి కేంద్రంను మక్తల్ పట్టణంలో కొత్త సూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని, దీంతోపాటు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని మంత్రి వాకిటి శ్రీహరి కొనియాడారు. బీదవారి పెళ్లిళ్లకు, పుస్తెలు, మెట్టలు, బట్టలు, బియ్యం తదితర వస్తువులు పంపిణీ చేస్తున్నామని కొత్త సూర్యనారాయణ గుప్తాతెలిపారు. పేదవిద్యార్థులు చదువుకునేందుకు ఆర్థికసాయం సైతం అందిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా సేవాకార్యక్రమాలు చేపడుతున్న కొత్త సూర్యనారాయణగుప్తా, సోదరులకు పలువురు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు బాలక్రిష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు, బి.చంద్రకాంత్ గౌడ్, బి.కొండయ్య, రాజుల ఆశిరెడ్డి , గణేష్, కట్టా సురేష్ గుప్తా, కోళ్ల వెంకటేశ్, దేవరింటి నరసింహారెడ్డి, గోలపల్లి నారాయణ, చిన్న హనుమంతు, బి.నర్సింలు, అన్వర్, మనన్, కావలి ఆంజనేయులు, వల్లంపల్లి లక్ష్మణ్, నీలప్ప, రహీంపటేల్, పి.రంజిత్ రెడ్డి , శుభోదయ రాములు, మందుల నరేందర్, రవికుమార్, అమర్, కల్లూరి గోవర్ధన్, చందాపూర్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలి

పాఠశాల అదనపు గదుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

గద్వాల మార్చి 31, ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు 27 లక్షల వ్యయంతో నిర్మాణం అయిన అదనపు గదులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గద్వాల పట్టణంలో బాలికల ఉన్నంత పాఠశాల ఏర్పాటు జరిగి 40 సంవత్సరాలు పైగా కావస్తుందని, ఈ పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు వివిధ ప్రభుత్వ రంగాలలో, ప్రవేట్ రంగాలలో అత్యంత స్థాయిలో ఉన్నారన్నారు. గద్వాలలోని వున్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రతి ఒక్క విద్యార్థిని మంచిగా చదువుకొని భవిష్యత్తులో అత్యంత స్థాయికి ఎదగాలని కోరారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు దూరం ప్రాంతాలకు వెళ్లి చదువుకునే అవసరం లేకుండా గద్వాల లోనే అన్ని రకాల విద్య అవకాశాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఈ ప్రాంతంలో సరైన విద్య లేక వెనుకబడిన ప్రాంతంగా పిలవబడేదని, కానీ నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి విద్యా వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఇటీవలే మెడికల్ లో ఎంబిబిఎస్ సీట్లను ఎనిమిది మంది విద్యార్థులు సాధించడం జరిగిందని, గద్వాల ప్రాంతం నుండి అదేవిధంగా వివిధ రకాల పోలీస్, టీచర్స్, ప్రభుత్వ కార్యాలయాలలో విద్యార్థులు ఉద్యోగాలను సాధించడం జరుగుతుందన్నారు. గతంలో పోల్చుకుంటే గతం కన్నా ఇప్పుడు విద్యారంగంలో ఉత్తీర్ణత శాతం పెరగడం జరిగిందని, అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు నర్సింగ్ కాలేజీ, మెడికల్ కాలేజ్, పారామెడికల్ కాలేజీలు కూడా గద్వాల ప్రాంతానికి రావడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో నర్సింగ్ కాలేజీ మూడు సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరుగుతుందని, పీజీ డిగ్రీ , మహిళా డిగ్రీ కాలేజీ గురుకుల కాలేజీ కూడా రావడం జరిగిందని తెలిపారు. త్వరలోనే గద్వాల నియోజకవర్గంలోని కే.టి దొడ్డి మండలంలో సైనిక్ గురుకుల పాఠశాల మంజూరు కావడం జరుగుతుందని, పాఠ పనులను ప్రారంభించెందుకు ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా కాకులారంలో కూడా ప్రభుత్వ పాఠశాలను త్వరలో భూమి పూజ చేసుకోవడం జరుగుతుందన్నారు. నవోదయ కూడా మంజూరు కావడం జరిగిందని భవిష్యత్తులో ఈ ప్రాంతంలోని విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా విద్యకు సంబంధించిన అన్ని రకాల కోర్సులు విద్యాపరమైన వాటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకొని మంచిగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి యాదవ్, వైస్ చైర్మన్ శంకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్స్ బాబర్ నాగులు యాదవ్ రామలింగేశ్వర కాంబ్లే చంద్రశేఖర్, సులోచనమ్మ, జిల్లా విద్యాధికారి, నాయకులు సాయి శ్యాం రెడ్డి, బంగి సుదర్శన్, వెంకటేశ్వర్ రెడ్డి, ఇలియాస్, ముత్యాల రవి, గోవిందు, రంగారెడ్డి, కిరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు , కాంట్రాక్టర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశం లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్,అంబేద్కర్ జయంతిని నిర్వహించాలి

నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నారాయణపేట, మార్చి 31 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి మరియు రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఏడాది నిర్వహించిన విధంగానే ఈసారి కూడా జయంతి వేడుకలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పరంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఏప్రిల్ 5న జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించనున్నట్లు, అలాగే డా. బీ.ఆర్. అంబేద్కర్ జయంతిని ఏప్రిల్ 14న జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించనున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న దళిత సంఘాల ప్రతినిధులు జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. గతంలో మున్సిపల్ కౌన్సిల్‌లో కూడా దీనికి సంబంధించిన తీర్మానం ఆమోదించబడినట్లు వారు తెలిపారు. పట్టణంలోని ఎర్రగుట్ట ప్రాంతంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కొందరు సూచించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ నిబంధనల ప్రకారం, ప్రభుత్వ అనుమతులతో విగ్రహ ఏర్పాటు చేపట్టాలని సూచించారు. అంబేద్కర్ జయంతి అనంతరం ప్రతి సంవత్సరం నిర్వహించే అంబేద్కర్ జాతరకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించాలని జాతర కమిటీ సభ్యులు కోరగా, షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ద్వారా జయంతి వేడుకలకే నిధులు ఉంటాయని, జాతరకు ప్రత్యేక నిధుల ప్రొవిజన్ లేదని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎంఏ రషీద్, కౌన్సిలర్లు మహేష్, జయశ్రీ, దళిత సంఘాల సభ్యులు శరణప్ప, ఈశ్వరమ్మ, మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

న్యాయవాదులకు రక్షణ చట్టం కవచం లాంటిది...!!

వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ కుమార్

వనపర్తి, మార్చి 31, ప్రభాతవార్త : న్యాయవాదులకు రక్షణ చట్టం కవచం లాంటిదని వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి. కిరణ్ కుమార్ అన్నారు, మంగళవారం జిల్లా కోర్టు ఆవరణ లోని న్యాయవాదుల సంఘ భవనం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని బిల్లును ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింప చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. న్యాయవాదులు ఎన్నో రోజుల నుంచి కోరుతున్న అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం అందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి శ్రీధర్ బాబు కి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి లకు వనపర్తి బార్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ఆయన అన్నారు. న్యాయవాదులపై వరుస దాడులు జరుగుతున్నప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లును బిల్లును ప్రవేశపెట్టడం సంతోషకరమని అందరూ న్యాయవాదులకు ఇది శుభపరిణామం అని అన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టం కావాలని అలంపూర్ బార్ సోసియేషన్ నుంచి న్యాయవాదులు పాదయాత్ర చేపడితే వారికి మద్దతుగా వనపర్తి న్యాయవాదులు సంఘీభావం తెలిపి కోర్టు వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు గుర్తు చేశారు. న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రభుత్వం ముందుకు వచ్చి రక్షణ చట్టంతో పాటు మరికొన్ని వసతులను కల్పించినట్లు ఆయన గుర్తు చేశారు. న్యాయవాదులకు రక్షణ చట్టం ఎంతగానో పని చేస్తుందని అదే సమయంలో న్యాయవాదులు కూడా తప్పుగా వ్యవహరించకూడదని సూచించారు. బిల్లుతోపాటు న్యాయవాదుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అందరు న్యాయవాదుల తరఫున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు మోహన్ గౌడ్, నాగేశ్వర్లు మాట్లాడుతూ న్యాయవాదుల చట్టాన్ని దుర్వినియోగం చేయవద్దని సూచించారు. చట్టం ఉంది కదా అని న్యాయవాదులు కూడా తప్పుగా ప్రవర్తించొద్దని గుర్తు చేశారు. అనంతరం స్వీట్లను పంపిణీ చేసి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ వెంకటరమణ, న్యాయవాదులు మోహన్ కుమార్,తిరుపతయ్య గౌడ్, పురుషోత్తం,కొండా విజయభాస్కర్,షాకీర్ హుస్సేన్,భరత్ కుమార్ శ్రీనివాసులు, వేంకటాద్రి,ఫజల్,బాబా, తిరుపతయ్య, త్రినాథ్ జూనియర్ న్యాయ వదులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భార్ సోసియేషన్ అధ్యక్షులు కిరణ్ కుమార్

విద్యలో పరిశోధన అవసరం

సాంకేతిక ఆధారిత

అర్థవంతమైన పరిశోధనపై దృష్టి పెట్టాలి

ప్రస్తుత కాలంలో బహుశాఖ పరిశోధన అవసరం

పాలమూరు విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ శ్రీనివాస్

మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 31, ప్రభాతవార్త : మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీ విద్యా కళాశాల ఆధ్వర్యంలో,జమ్మూ కాశ్మీర్ స్టడీ సెంటర్ సహకారంతో విద్యలో పరిశోధనా విధానాలు" అనే అంశంపై యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సెమినార్ హాల్‌లో ఒకరోజు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్ ప్రధానంగా ఉపాధ్యాయ విద్యావేత్తలు, ప్రిన్సిపాళ్లు, పరిశోధకులు, పీజీ విద్యార్థులలో పరిశోధనా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా నిర్వహించారు. జాతీయ విద్యా విధానం 2020 లక్ష్యాలకు అనుగుణంగా పరిశోధన ఆధారిత, బహుశాఖ విద్యా విధానాల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం లోని వివిధ విద్యా కళాశాలల నుండి మొత్తం 108 మంది ఉపాధ్యాయ విద్యావేత్తలు మరియు ప్రిన్సిపాళ్లు పాల్గొని వర్క్‌షాప్‌ను సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిఎన్ శ్రీనివాస్ విచ్చేసి, తన ప్రసంగంలో విద్యారంగంలో నిజమైన, అర్థవంతమైన పరిశోధన చేయాల్సిన అవసరాన్ని వివరించారు. మానసిక శాస్త్రాలు సైన్స్ అండ్ టెక్నాలజీ,మాస్ మీడియా వంటి విభిన్న రంగాలలో కొత్త అన్వేషించని అంశాలను పరిశీలించాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. ప్రొ॥ రమేష్ బాబు సభను ఉద్దేశించి మాట్లాడుతూ వర్క్‌షాప్‌ను పూర్తిగా ఉపయోగించుకోవాలని సూచించారు. మధుసూదన్ రెడ్డి, ఎన్‌వికె శివ ప్రసాద్ తన బృంద సభ్యులు హరీష్ గురుమూర్తి , ఆదిత్య కేసునపల్లి , రాధా కృష్ణ లతో కలిసి వివిధ పరిశోధనా అంశాలపై సిద్ధాంతపరమైన అవగాహనతో పాటు ప్రాయోగిక మార్గదర్శకతను అందించారు. ఉపాధ్యాయులు తమ విద్యార్థుల పరిశోధన సమర్థవంతంగా మార్గనిర్దేశం చేయడానికి అవసరమైన నైపుణ్యాలను కూడా ఈ వర్క్‌షాప్ ద్వారా అభివృద్ధి చేసుకున్నారు. కన్వీనర్ అదేర్ల కరుణాకర్ రెడ్డి , కో కన్వీనర్ ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బషీర్ అహ్మద్, డా.కె.విజయలక్ష్మి, డా. వి. జయనాయక్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పియు విసి శ్రీనివాస్

నల్లమల్లలో జరగబోయే సలేశ్వరం జాతరకు పటిష్ట బందోబస్తు

- జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 31 ప్రభాతవార్త: నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలంలో ప్రతి ఏటా జరిగే సలేశ్వరం జాతరకి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భక్తులు ఏప్రిల్ 01 నుండి 3వ తారీకు వరకు మాత్రమే సందర్శించుకోవడానికి సమయం కేటాయించబడిందని, భక్తులందరూ గమనించి నల్లమల్ల డీప్ ఫారెస్ట్‌లో దేవుడు కొలువుదీరడంతో తగు జాగ్రత్తలు పాటించి రాత్రి వేళలో కాకుండా పగటి వేళలో దేవుని దర్శించుకొని మీ యొక్క మొక్కులను చెల్లించుకోవాలని కోరారు. భక్తులందరూ తప్పనిసరిగా వాటర్ బాటిల్స్ వెంట పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీఎన్ వెంకటేశ్వర్లు, అచ్చంపేట డిఎస్పి శ్రీనివాసులు, అచ్చంపేట సీఐ నాగరాజు, మరియు అచ్చంపేట సబ్ డివిజన్‌కు సంబంధించిన పోలీస్ అధికారులందరూ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్

అభివృద్ధి పనుల పర్యవేక్షణ

డిప్యూటీ సీఈఓ, నోడల్ ఆఫీసర్ గోపాల్ నాయక్

వంగూరు, మార్చి 31 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను అందుబాటులో ఉంచి విద్యార్థుల భవిషత్తుకు పునదులు వేసేందుకు తెలంగాణ పబ్లిక్ పాఠశాలలను ఏర్పాటు చేసారని డిప్యూటీ సిఈఓ, నోడల్ అధికారి గోపాల్ నాయక్ అన్నారు. వంగూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న తెలంగాణ పబ్లిక్ పాఠశాలను గోపాల్‌నాయక్ మంగళవారం పరిశీలించి త్వరితిగత్తిన పూర్తి చేయాలన్నారు. పాఠశాల భవన నిర్మాణ పనులలో నాణ్యత లోపించకుండా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బ్రహ్మాచారి, సర్పంచ్ యాదయ్య, ఉప సర్పంచ్ భాస్కర్, టీపీసీసీ కన్వీనర్, ప్రధానోపాధ్యాయురాలు అరుణశ్రీ, మండల విద్యాశాఖ అధికారి కొండల్ రెడ్డి, అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ శశాంక్, కమిటీ సభ్యులు రవి, దశరథం, జగన్, అనూష, శైలజ తదితరులు పాల్గొన్నారు.

చౌటచెరువు రోడ్ మరమ్మతు పనులు ప్రారంభించిన సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్

పెద్దమందడి : మార్చి 31 ప్రభాతవార్త : మండల పరిధిలోని మణిగిళ్ళ గ్రామ చౌట చెరువు అలుగు నుంచి చేరువు మైసమ్మ వరకు వెళ్లే దారి మరమ్మతుల పనిని సర్పంచ్ శ్రీనివాస్ గౌడు ప్రారంభించారు. సర్పంచ్ తన సొంత ఖర్చుతో జెసిబి ఏర్పాటు చేసి పంటపొలాలకు రహదారి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో రాములు, పోతుల రాంరెడ్డి,కొములయ్య, బాలరాజ్, గొంది ప్రతాప్, గొంది రామకృష్ణారెడ్డి, బుచ్చన్న, కావలి ఉషన్న, ఆనంద్ రెడ్డి బోయిన్ కృష్ణ, తిరుపతయ్య, మందడి శ్రీను, మందడి బందన్న, కావలి ఉషయ్య, గ్రామ యువకులు బాలకృష్ణ, గణేష్, మందడి సాయి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం కోసం స్థలం కేటాయించేటట్టు చూడండి

వినతిపత్రం అందజేసిన అంబేద్కర్ సంఘం నాయకులు

బాలానగర్, మార్చి 31 ప్రభాతవార్త : బాలానగర్ మండల కేంద్రంలో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టడంతో గత కొన్నేళ్ల నుండి ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన నేపథ్యంలో స్థానిక మండల అధికారులు స్పందించి అంబేద్కర్ నూతన విగ్రహ ఏర్పాటు కోసం స్థల సేకరణ చేసే విధంగా ఒత్తిడి తీసుకురావాలని బిసి, ఎస్టీ, ఎస్సీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్ కు లిఖితపూర్వకంగా వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని బాలానగర్ మండలం అంబేద్కర్ సంఘం నాయకులు తెలిపారు. మండల కేంద్రంలో మరోకచోట స్థల నిర్ధారణ కోసం రెవెన్యూ అధికారులను మండల అంబేద్కర్ సంఘ నాయకులు వివరణ కోరగా స్పష్టమైన సమాధానం ఇవ్వడంలేదని, అందుకే తాము విశారదన్ మహారాజును ఆశ్రయించినట్లు తెలిపారు.

ధన్వాడ ముదిరాజ్ నాయకుల మర్యాదపూర్వక భేటీ

- డా. బండ ప్రకాష్‌కు ఘన సత్కారం

ధన్వాడ,మార్చి 31 ప్రభాతవార్త : శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డా.బండ ప్రకాష్‌ని ధన్వాడ మండలానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులైన డాక్టర్ బండ ప్రకాష్‌ను శాలువా, పూల బొకేతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో నీరటి నరసింహులు నాయుడు ముదిరాజ్,పెద్దవిజయ్ మార్కెట్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాస్, మాజీఎంపీటీసీ పటేల్ శ్రీనివాస్,నీరటి శివకుమార్, జి.రాములు,సి కురుమూర్తి, పి.అనిల్ కుమార్, ఎం.రామచంద్రయ్య, ఎస్.బాలచందర్, జి.రఘు, ఎన్.భాను, పి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్ సమాజ అభివృద్ధి కోసం డా.బండ ప్రకాష్ చేస్తున్న సేవలను కొనియాడారు. నాయకత్వంలో సమాజా నికి మరింత ప్రగతి సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

భక్త సందోహం మధ్య రథోత్సవం

వంగూరు, మార్చి 31 ప్రభాతవార్త: సిర్స నగండ్ల గుట్టపై వెలసిన సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం తెల్లవారుజామున సిర్సన గండ్ల గుట్టపై వేలాది మంది భక్త సందోహం మధ్య పెద్ద రథో త్సవం అంగరంగ వైభవంగా, వేద పండితుల మంత్రోచ్చరణలతో భక్తులు కన్నుల పండుగగా నిర్వహించారు. భక్తులు శ్రీరామ నామ స్మరణతో జైశ్రీరామ్ అంటూ గుట్టపై ఆనంద హేలీలో రథాన్ని లాగుతూ శ్రీరామ చంద్ర మూర్తికరుణ కటాక్షాలు ఎల్లవేళలా మాఇంటి ల్లిపాదిపై ఉండా లంటూ రామయ్య మమ్మల్ని రక్షి ంచడయ్యా అంటూ రథోత్సవ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఆలయ చైర్మన్ దేరం రామశర్మ, అర్చకులు లక్ష్మణశర్మ సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి రథోత్సవ కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా పోలీస్‌అధికారులు విధినిర్వహణను కొనసాగించారు.

రథోత్సవాన్ని లాగుతున్న భక్తులు

నీటి వాటాలో రాజీ పడే ప్రసక్తే లేదు

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా అభివృద్ధి సంఘం ఆర్థిక నిధులను సకాలంలో విడుదల చేయాలని ఆయన కోరారు. అత్యవసర సామాగ్రి మరమతులు ఉంటే సకాలంలో చేయించుకుని రోగులకు వైద్యం అందించాలని, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాంకు సూచించారు. ఆసుపత్రి ప్రాంగణంలో సిసి రోడ్లు సరిగ్గా లేనందున మున్సిపల్ కమిషనర్ బడ్జెట్ నుండి వేయించడానికి ఏర్పాట్లు చేయాలని ఆయన తెలిపారు. ఆసుపత్రి ఆవరణంలో పోస్టుమార్టం వచ్చే రోగులకు టాయిలెట్ సౌకర్యం సరిగా లేకపోవడం వలన కొత్తవి నిర్మించ డానికి మున్సిపల్ కమిషనర్ నిర్మించాలని చూపించారు. ఆసుపత్రిలో కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా పడి ఉన్న రెండు ప్రభుత్వ అంబులెన్సును త్వరగా కండోమినేషన్ చేయించి రోగులకు అందుబాటులో ఉంచాలని డిటిఓ నాగర్‌కర్నూల్‌తో చరవాణిలో మాట్లాడారు. ఆసుపత్రిలో ప్రతి సిబ్బంది రోగాలను నయం చేసుకునేందుకు వచ్చిన రోగుల పట్ల దయ ప్రేమ చూపించి పలకరించి రోగుల రోగాన్ని మీ మాటల ద్వారా మీ చికిత్స ద్వారా నయం చేయించి సురక్షితంగా ఇంటికి పంపించాలని డయాలసిస్ నిమిత్తం వచ్చే రోగులను ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, బృంగి రత్నమాల, వైస్ చైర్మన్ షాన్ వాజ్‌ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి, కౌన్సిలర్లు రాజేష్ కుమార్ కరుణాకర్ రెడ్డి, కోడెల లలిత గణేష్, మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందాం!

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితి ఎలా ఉంది, ఎన్నింటికీ వీధిదీపాలు ఉన్నాయి, ఇంకా ఎన్ని కావాలి, సి.సి. కెమెరాల పరిస్థితి ఏంటి, ఎన్ని పార్కులు ఉన్నాయి, వాటిలో ఉన్న మౌలిక సదుపాయాలు ఏంటి, మిషన్ భగీరథ పరిస్థితి ఏంటి అనే వివరాల పూర్తి నివేదిక సిద్ధం చేసుకొని ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ఎన్ని టెండర్లు పిలిచారు, ఎన్ని పనులు నడుస్తున్నాయి, మున్సిపాలిటీకి మంజూరు చేయించిన 18.7 కోట్ల నిధులతో చేపట్టిన పనులు ఏమిటి, పట్టణంలో శ్మశాన వాటికల పరిస్తితి ఏంటి ఇంకా అవసరమైన స్థలం, స్మశాన వాటికలో బర్నింగ్ మిషన్ ఏర్పాటు, డంపింగ్ యార్డులో యంత్రాల ఏర్పాటు వంటి అంశాలపై నివేదిక సిద్ధం చేసుకొని ఇవ్వాలని ఆదేశించారు. మున్సిపల్ సిబ్బంది తమ పనితీరును మార్చుకోవాలని, మున్సిపాలిటీ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేయాలి లేని పక్షంలో సెలవు పై వెళ్ళిపోవాలని హెచ్చరించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి మాట్లా డుతూ పార్టీలకతీతంగా మున్సిపాలిటీలోని అన్ని వార్డులకు సమాన నిధులు కేటాయించి అన్ని వార్డులలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ముఖ్యంగా వెనుకబడిన వార్డులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి మౌలిక సదుపాయాలుకల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలియ జేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ నిధులు సమకూర్చుకుంటేనే అభివృద్ధి సాధించవచ్చని సూచించారు. పుర పాలికలో ప్రాపర్టీ ట్యాక్స్ వంద శాతం వసూలు చేసేందుకు కృషి చేయాలని, ప్రస్తుత సంవత్సరం ప్రాపర్టీ ట్యాక్స్ రూ. లక్ష్యం 5.50 కోట్లు ఉంటే ఇప్పటి వరకు వసూలు చేయాల్సిన బకాయిలే 7 కోట్లు ఉన్నాయని గుర్తు చేశారు. నిధులు సమకూర్చుకుంటే కేంద్రనిధులు రావడం కష్టమని తెలిపారు. వనపర్తి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బస్ ప్రయాణంతో అభివృద్ధి దిశగా ఆర్టీసీ

(మొదటి పేజీ తరువాయి)

చొప్పున రుణాలు ఇచ్చిందన్నారు. మహిళలను గౌరవిస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నారని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం వచ్చాక వరిని సిరి చేశామన్నారు. సన్న బియ్యం పండించిన రైతులకు మద్దతు ధర ఇవ్వడంతో పాటు బోనస్ ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. వాటిని సన్న బియ్యంగా మార్చి రేషన్ షాపుల ద్వారా ప్రతీ పేద వాడికి ఆరు కిలోల చొప్పున ఇస్తున్నామని గుర్తు చేశారు. చివరగా మక్తల్ నియోజకవర్గంలో తారు రోడ్డు లేని ఊరు అంటూ ఉండదని, అలాగే రోడ్డు ఉన్న ప్రతీ ఊరికి ఆర్టీసీ బస్సు నుండిపించాలని, ముఖ్యంగా పాఠశా లల సమయానికి ఆయా గ్రామాలకు బస్సులు అందుబాటులో ఉండేలా చూడాలని ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్యకు మంత్రి సూచించారు. మక్తల్ నియోజక వర్గ కేంద్రంలో రూ.5 కోట్లతో నూతనంగా ఆర్టీసీ బస్ స్టాండ్ ను ఏర్పాటు చేసుకుందాం అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ..ప్రభుత్వం అమలుచేస్తున్న మహాలక్ష్మి గొప్ప పథకం అన్నా రు. మహిళల చేతుల్లోనే డబ్బు ఆదా అవుతుందన్నారు. ఈ పథకంతో మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.10 వేల కోట్లు ఆదా అయిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ మొగులప్ప, మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ మానస హన్మంతు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధా లక్ష్మా రెడ్డి, మున్సిపల్ కౌన్సి లర్లు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం..

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణాలు నమోదు కావడంతో పాటు రూ.10,000 కోట్ల బస్సు ఛార్జీల ఆదా రూపంలో మహిళలకుప్రయోజనం చేకూరిందని అన్నారు. మహబూబ్ నగర్ మేయర్ గుమాల మమత మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ప్రాధాన్య తనిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. తాను మేయంౕగా ఎన్నిక కావడం కూడా మహిళలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఓ నర్సింహులు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మండల మహిళా సమాఖ్యకు ఒక్కఆర్టీసీ బస్సు అందించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలిపారు. ఈ దిశగా చర్యలు తీసుకుంటున్నారు తెలిపారు. ఇప్పటికే కొన్ని మండల మహిళా సమాఖ్యలకు ఆర్‌టిసి బస్సులను అందించినట్టు తెలిపారు. మహ బూబ్‌నగర్ ఆర్‌టిసి రీజినల్ మేనేజర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో 10 డిపోలలో 960 ఆర్‌టిసి బస్సులలో మహిళలు ఉచిత ప్రయాణం సౌకర్యం పొందుతున్నారని అన్నారు. దీని ద్వారా ఉమ్మడి జిల్లా లో సుమారు రూ.1064 కోట్ల బస్సు ఛార్జీలను మహిళలు ఆదా చేసుకున్నా రని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 100 కొత్త బస్సులను ప్రవేశపెట్టామని, కొత్త రూట్లలో బస్సులను నడిపేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలి పారు. సుశీలఅనే వృద్ధ మహిళ మహబూబ్‌నగర్‌లో కూరగాయలు కొనుగోలు చేసి చెన్నారం గ్రామంలో విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల రోజుకు సుమారు రూ.150 వరకు ఆదా అవుతున్నదని, దీనివల్ల తన జీవనోపాధి మెరుగుపడిందని ఆమె కృతజ్ఞతలు తెలిపారు. నవాబ్‌పేట్ మండలానికి చెందిన కల్పన అనే నర్సు ప్రతిరోజూ ఉచిత బస్సు ప్రయాణం చేస్తూ మహబూనగర్‌లోని ఒక ఆసుపత్రిలో ఉద్యో గం చేస్తున్నానని అన్నారు. ప్రతి నెలా సుమారు రూ.3,000 వరకు ఆదా చేసుకుంటూ ఆ మొత్తాన్ని తన పిల్లల విద్య కోసం వినియోగిస్తున్నట్లు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు మేయర్ జి. మమత, డిఆర్‌డిఓ నర్సింహులు, ఆర్టీసీ రీజినల్ డిపో మేనేజర్ సంతోష్ కుమార్, డిప్యూటీ రీజినల్ మేనేజర్లు లక్ష్మీ ధర్మ, కవిత, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వాతి, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా పుట్ట రాంరెడ్డి

వెల్దండ, మార్చి 31 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రంలోని ఏవీఆర్ ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ జెడ్పీటీసీ విజితా రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మండల పార్టీ అధ్యక్షునిగా మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెంకటయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మొక్తాల శేఖర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా సర్పంచ్ రమేష్ గౌడ్, జోగయ్య, గండికోట రాజు, వెంకటయ్య, ప్రచార కార్యదర్శిగా జంగిలి యాదగిరి, మల్కేడి కొండల్, అంజయ్య, హనుమంతు నాయక్, అధికార ప్రతినిధిగాజంగిలి నిరంజన్‌లనుఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీచేపట్టిన ప్రజావ్యతిరేక కార్యక్రమాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి అన్ని విధాలుగా కృషి చేసి బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తామన్నారు.

వార్డు కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకుండానే పనులు

◆ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ పాటించడం లేదు

◆ భూత్పూర్ మున్సిపల్ తొలి కౌన్సిల్ సమావేశంలో సభ్యుల ఆగ్రహం

◆ అభివృద్ధి పనుల్లో వివక్ష చూపుతున్నారంటూ..

ఎమ్మెల్యే జీఎంఆర్ ఎదుట తమ గోడును వెలిబుచ్చిన కౌన్సిలర్లు

భూత్పూర్, మార్చి 31, ప్రభాతవార్త: అధికారులు ఆయా వార్డుల కౌన్సి లర్లకు సమాచారమివ్వకుండానే పనులు చేపడుతున్నారని, ప్రారంభోత్స వాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల్లో ఖచ్చితమైన ప్రొటోకాల్ పాటించడం లేదని, అభివృద్ధి పనుల్లో వివక్ష తగదని పేర్కొంటూ పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే జీఎంఆర్ ముందు తమ గోడును వెలిబు చ్చారు. మంగళవారం మధ్యాహ్నం భూత్పూర్ మున్సిపాలిటీ నూతన తొలి కౌన్సిల్ సమావేశం నూతన చైర్మన్ ముడావత్ బాలకోటి అధ్యక్షతన జరిగింది. ఈ మున్సిపల్ తొలికౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ లిక్కి సూర్యకళ పాల్గొన్నారు. భూత్పూర్ మున్సిపాలిటీ నూతన కౌన్సిల్ ఏర్పాటుతర్వాత నెలన్నర రోజుల అనంతరం జరుగుతున్న తొలి సమావేశంలో కౌన్సిలర్లు ఉత్సాహంగా సమావేశంలో పాల్గొన్నారు. కౌన్సిల్ సమావేశంలో 2026-27ఆర్థిక సంవత్సరానికిగాను 30అంశాలతో కూడిన అంచనా వ్యయం, అంచనా బడ్జెట్ ఎజెండా అంశాలను సమావే శంలో సభ్యులకు చదివి వినిపించారు. ఎజెండాలో కొన్నింటికి సభ్యులు కొందరభ్యంతరాలు తెలిపారు. చాలా మంది కౌన్సిలర్లు తమకు సమా చారం లేకుండానే తమ వార్డుల్లో పనులు చేస్తున్నారని, కొన్ని కార్య క్రమంలో ప్రొటోకాల్ పాటించడంలేదని బీజేపీ కౌన్సిలర్లు కెంద్యాల శ్రీనివాస్, లత సూరన్నగారి, బీఆర్ఎస్‌కి చెందిన ఒకే ఒక కౌన్సిలర్ గడ్డం ప్రేమ్‌కుమార్‌తో పాటు అధికార పార్టీ కాంగ్రెస్ ఐదోవార్డు కౌన్సిలర్ కెంద్యాల పద్మ ఆవేదన వ్యక్తం చేస్తూ తమ గోడును ఎమ్మెల్యే జీఎంఆర్‌తో వెలిబుచ్చుకున్నారు. ఎమ్మెల్యే జోక్యం చేసుకుని ఆయా వార్డుల నుంచి ప్రజలు ఎన్నుకున్న కౌన్సిలర్లకు పూర్తి ఇవ్వాలని, ఇకపై ఇటువంటి పొర పాట్లకు తావివ్వకుండా సభ్యులందరికీ ముందస్తు సమాచారం లేకుండా ఎలాంటి పనులు చేపట్టరాదని చైర్మన్ బాలకోటి, కమిషనర్ చంద్రశేఖర్ రావులకు సూచించారు. తమ వార్డులో విద్యుత్ పోల్స్ జరగాలని,

కౌన్సిల్ సమావేశంలో సభ్యులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్

పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు అన్ని సదుపాయాలు కల్పించాలని నాల్గోవార్డు కౌన్సిలర్ గడ్డం ప్రేమ్‌కుమార్ సమావేశంలో వార్డు సమస్యల్ని ఎమ్మెల్యే, చైర్మన్, కమిషనర్‌ల దృష్టికి తీసుకువచ్చారు. తమ వార్డులో సమస్యల్ని పట్టించు కోవడంలేదని, తాను చెప్పిన పనులను పెడచెవిన పెడుతున్నారని, పనుల్లో వివక్ష చూపుతున్నారని, ప్రొటోకాల్ పాటించడంలేదని ఆరోవార్డు కౌన్సిలర్ కెంద్యాల శ్రీనివాస్ తెలుపగా, స్పందించిన ఎమ్మెల్యే జీఎంఆర్ ఆయా వార్డుల్లో చేపట్టే పనుల్లో ఆయా వార్డు కౌన్సిలర్‌ను భాగస్వామ్యం చేయా లని చైర్మన్, కమిషనర్‌లకు సూచించారు. తమ వార్డులో ఇంటి టాక్సుల్లో బిల్లులు వ్యత్యాసాలు చూపుతున్నారని, అప్రోచ్‌మెంట్స్ జరుగుతున్నా పట్టించుకోవడంలేదని ఐదోవార్డు కౌన్సిలర్ కెంద్యాల పద్మ ఎమ్మెల్యే, చైర్మన్, కమిషనర్‌ల దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే జీఎంఆర్ బిల్లుల జారీ పాటించే విధి విధానాలను కమిషనర్ చంద్రశేఖర్ రావును అడిగి తెల్సుకున్నారు. ఏదైన నిర్ణయాలు తీసుకునే ముందు సంబంధిత వార్డు కౌన్సిలర్ సమక్షంలో నిర్ణయించాలని సూచించారు. మూడో వార్డులో అంగన్‌వాడీ బిల్డింగ్ లేక పిల్లలకు ఇబ్బంధులు కల్గుతు న్నాయని, తాగునీటి సమస్యను పరిష్కరించాలని అధికార పార్టీ కౌన్సిలర్ పాల్యావత్ లాల్యా పేర్కొనగా, త్వరలో అంగన్‌వాడీ బిల్డింగ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఇంజినీర్‌ను ఎమ్మెల్యే జీఎంఆర్ ఆదేశాలు జారీ చేశారు. తమ వార్డులో తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్య లు జఠిలంగా ఉన్నాయని రెండో వార్డు కౌన్సిలర్ నిమ్మల అన్నపూర్ణ, తమ వార్డులో రోడ్డు అసంపూర్తిగా ఉందని ఏడోవార్డు కౌన్సిలర్ లత సూరన్న గారి, తమ వార్డులో రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాల్సిన అవసర ముందని తొమ్మిదోవార్డు కౌన్సిలర్ చంద్రకళ పేర్కొనగా, స్పందించిన ఎమ్మెల్యే తక్షణం పరిష్కారమయ్యేలా చూడాలని చైర్మన్, కమిషనర్, ఇంజినీర్లను ఆదేశించారు. ఒకటోవార్డులో స్కూల్ బిల్డింగ్, ఎనిమిదోవార్డులో ఈద్గా అభివృద్ధి పనులు, కొత్తగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు అంశాన్ని చైర్మన్ బాలకోటి ప్రస్తావించారు. ఏదేమైనా భూత్పూర్ మున్సిపల్ తొలి కౌన్సిల్ సమావేశం కొంత వేడిగాను, కొంత వాడిగాను, మరికొంత సేపు ప్రశాంతంగాను జరిగిందని చెప్పకతప్పదు.

తాగునీటికి టాప్ ప్రయారిటీ : ఎమ్మెల్యే జీఎంఆర్

రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని భూత్పూర్ పట్టణంలోని అన్ని వార్డుల్లో తాగునీటి ఎద్దడిని యుద్ధప్రాతిపదికన తొలగించాలని, తాటినీటి సమస్యకు టాప్ ప్రయారిటీ ఇవ్వాలని భూత్పూర్ మున్సిపల్ తొలి సమా వేశంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే నెలలో కొత్తగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరౌతున్నాయని, అర్హులైనవారిని గుర్తించి ఇళ్లు నిర్మించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జీఎంఆర్ అధికారులు, చైర్మన్‌కు సూచించారు. పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులు అభివృద్ధికి తమ వంతు సహకారమందివ్వాలని కోరారు. ఎన్నికల ముందే పార్టీలని, ఎన్నికల అనంతరం అభివృద్ధిపైనే దృష్టిని సారించాలని సూచించారు.

ఎమ్మెల్యే జీఎంఆర్ సహకారంతో అభివృద్ధికి పాటుపడతా :

-మున్సిపల్ చైర్మన్ ముడావత్ బాలకోటి

తాను గతంలో కౌన్సిలర్‌గా పనిచేశామని, ఏ ఎమ్మెల్యే చూపని చొరవ ప్రస్తుత ఎమ్మెల్యే జీఎంఆర్ మున్సిపాలిటీ అభి వృద్ధికి చూపుతున్నారని, ఎమ్మెల్యే జీఎం ఆర్ సహాయ, సహకారాలతో భూత్పూర్ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని నూతన చైర్మన్ ముడావత్ బాల కోటి అన్నారు. సభ్యుల సమస్యల్ని అధికారుల దృష్టికి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని బాలకోటి స్పష్టం చేశారు.

గద్వాల పట్టణ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

◆ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల మార్చి 31, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన గద్వాల పట్టణ అభి వృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు, పురపాలక సంఘం అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపు నిచ్చారు. 2026.2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గద్వాల మునిసిపాలిటీ బడ్జెట్ సమావేశాన్ని మంగళవారం స్థానిక అక్షయ బంకిట్ హాల్లో పుర చైర్ పర్సన్ జయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో పాటు ఈ సమావేశానికి హాజరైన కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల అనంతరం నిర్వహిస్తున్న మొదటి బడ్జెట్ సమావేశం కావడంతో నూతన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపారు. గద్వాల మునిసిపాలిటీ ఆస్తి పన్నుల వసూళ్లలో లక్ష్యం కంటే ఎక్కువగానే వసూలు చేయడంతో పర్ఫార్మెన్స్ గ్రాంట్స్‌కు ఎంపిక కావడం జరిగిందని ఈ సందర్భంగా సంబంధిత అధికారులను అభినందించారు. ప్రభుత్వం నుంచి గద్వాల మునిసిపాలిటీకి రూ.8.5 కోట్లస్టాంపు డ్యూటీ నిధులు రావాల్సి ఉందని, ఇతర ఆదాయ మార్గాల్లో రూ.23 కోట్లకు పైగా ఆదాయం వచ్చే అవ కాశం ఉందన్నారు. మున్సిపాలిటీలో ప్రతి ఉద్యోగి, ఇతర కార్మికులు బయోమెట్రిక్ విధానంలో హాజరు వేయాలని, 280 మంది కార్మికులు ఉండడంతో మునిసిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించే మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని పేర్కొన్నారు. టౌన్ ప్లానింగ్, పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్ తదితర విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాల న్నారు. గద్వాల మునిసిపాలిటీ దుకాణాల ఆదాయం కూడా పెరిగేందుకు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నిబంధనల ప్రకారంవేలంపాట నిర్వహించాలని, జనరల్ ఫండ్ సద్విని యోగం చేసుకునేలా ముందుకెళ్లాలన్నారు. మునిసిపాలిటీ అవుట్సోర్సింగ్ కార్మికులకు జీతాలు, విద్యుత్ బిల్లుల చెల్లింపు, శానిటేషన్, తాగునీటి సరఫరాకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు.

కౌన్సిల్ సభ్యులు పార్టీలకు అతీతంగా పనిచేయాలి: ఎమ్మెల్యే

కౌన్సిల్ సభ్యులు పార్టీలకతీతంగా మున్సిపాలిటీ అభివృద్ధికి కలిసికట్టుగా సహకరించాలన్నారు. గత కౌన్సిల్ సమయంలో గద్వాల పట్టణ అభివృద్ధి కి రూ.18 కోట్ల నిధులను ఖర్చు పెట్టడం జరిగిందని, భవిష్యత్తు లోనూ గద్వాల మునిసిపాలిటీకి ఎక్కువ నిధులు వచ్చేలా తన వంతుగా కృషి చేస్తానన్నారు. అభివృద్ధిని నిరంతర ప్రక్రియగా పేర్కొంటూ పట్టణ సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కౌన్సిలర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మునిసిపాలిటీలోని వివిధ విభాగాల అధికారులు నిబద్ధతతో, పారదర్శకంగా పని చేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి, వైస్ చైర్మన్ శంకర్, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, ఇతర అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

దేవరకద్ర మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర, మార్చి 31 ప్రభాతవార్త: దేవరకద్ర మున్సిపాలిటీని అన్ని రంగాల్లో సమగ్రంగా, అభివృద్ధి చేస్తామని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పారదర్శకంగా, సమర్థవంతంగా, పాలన కొనసాగిస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం దేవరకద్ర మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో స్థానిక మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లతో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎంఆర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో నూతనంగా ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రజలకు అందించే పథకాలు పార్టీలకు ప్రత్యేకంగా అందిస్తున్నట్లు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. అదే విధంగా డ్రైనేజీ, స్ట్రీట్ లైట్స్, పారిశుద్ధ్య నిర్వహణ పనులు, సిసి రోడ్లు, త్రాగునీరు, విద్యుత్ మౌలిక వసతులు, తదితర అంశాలపై చర్చించారు. ఎన్నికల సమయంలో మీరు ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రజల ఇబ్బం దులు తీర్చడానికి నిరంతరం కృషి చేయాలి. నా వంతు పూర్తి సహకారం అందజేస్తామన్నారు. వేసవిలో దృష్టిలో ఉంచుకొని నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ప్రజాప్రతినిధులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమయంతి

జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతున్న జిఎంఆర్

గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మరియు మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, ఈవో సీతానాయక్, తదితరులు పాల్గొన్నారు.

బస్వాయిపల్లి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే..

దేవరకద్రమండల పరిధిలోని బస్సువాయిపల్లి గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బస్వాయి పల్లి సర్పంచ్ శివకుమార్, ఉపసర్పంచ్ గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, ఫక్రుద్దీన్, శ్రీహరి, కుమ్మరి పాండు అధికారులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.

విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే లక్ష్యాలను ఏర్పరచుకోవాలి : మంత్రి వాకిటి శ్రీహరి

ఆత్మకూర్ మార్చి 31, ప్రభాతవార్త : సమాజంలో విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే తమ మార్గ నిర్దేశకాలను, లక్ష్యాలను ఎంచుకొని వాటినిసాధించేందుకుకృషి చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం రోజుమున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఎం.వి.రామన్ పాఠశాల ఆవరణలో

ఏర్పాటు చేసినటువంటి విజ్ఞాన వైభవం 2026కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విద్యాధనం కన్నా మించిన దానం ఏదీ లేదు అనే ఉద్దేశంతో పాఠశాల వ్యవస్థాపకులు మొగిలి శ్రీధర్‌గౌడ్ ఉమ్మడి జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు విద్యా బోధన చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులను గౌరవిస్తూనే సమాజంలో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు తమ వంతు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి 56 స్టాల్స్‌లలో 741 శాస్త్రీయ పరమైన విద్యార్థులు తయారు చేసినటువంటి పరికరాలను మంత్రి వాకిటి శ్రీహరి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి. జిల్లా ఎస్పీ సునీతారెడ్డి తదితరులు ప్రత్యేకంగా పరిశీలించి యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థిని విద్యార్థులు చిన్ననాటి నుండే క్రమశిక్షణ అలవర్చుకొని భవిష్యత్తులో సమాజానికి పేరు ప్రతిష్టలు తేవడమే కాకుండా తల్లిదండ్రులను అన్ని రకాలుగా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సైతం వృద్ధాప్యంలో తల్లిదండ్రులను ఆదుకునేందుకు ఇటీవలే శాసనసభ నూతనంగా తయారు చేసిన చట్టాన్ని ఆయన విద్యార్థిని విద్యార్థులకు తెలియ పరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం మొగిలి శ్రీధర్‌గౌడ్, ఆన్సీ శ్రీధర్‌గౌడ్, ఆత్మకూర్ తాసిల్దార్ జేకే మోహన్, మండల విద్యాధికారి బాల్‌రాజ్, ఎంపీడీవో, అధికారులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకం ద్వారా 2.90 కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణం

వనపర్తి, మార్చి 31, ప్రభాతవార్త: ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణలో మహిళలు ఇప్పటివరకు 290 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు చేసి సరికొత్త రికార్డు సృష్టించారని కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన తర్వాత మహిళలు బస్సుల్లో ప్రయాణించి రూ.10వేల కోట్లను ఆదా చేసుకున్న నేపథ్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక వేడుక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు మహిళలు బస్సుల్లో సుమారు రూ.290 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారని కలెక్టర్ తెలిపారు. తద్వారా మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించి మార్చి 29 నాటికి రూ.10వేల కోట్లను ఆదా చేసుకున్నారని తెలిపారు. ఇది మహిళలకు కేవలం ఉచిత ప్రయాణం మాత్రమే కాదు, రాష్ట్ర ప్రగతిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే మహా యజ్ఞమని చెప్పారు. మహిళా సాధికారత దిశగా ఇది పెద్ద అడుగు అని కొనియాడారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్ పలువురు మహిళలను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టిసి డిపో మేనేజర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మహిళలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

జోగులాంబ ఆలయ హుండీ లెక్కింపు

గద్వాల మార్చి 31, ప్రభాతవార్త: శ్రీ జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర దేవాలయ హుండీ లెక్కింపు మంగళవారం నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపులో 159 రోజులకుగాను శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి హుండీద్వారా రూ.24,77,09.300, అన్నదాన సత్రం హుండీ ద్వారా రూ.2,19,210.00 ఆదాయంవచ్చిందని ఆలయ అధికారులు తెలి పారు. శ్రీ స్వామి వారి హుండీ ద్వారా విదేశీ కరెన్సీ యూ ఎస్ డాలర్లు 8, ఆస్ట్రేలియా డాలర్లు 20, కెనడా డాలర్లు 10, మిశ్రమ బంగారు 100 మిల్లీ గ్రాములు, మిశ్రమ వెండి 20 గ్రాముల 500 మిల్లీ గ్రాములు వచ్చినట్లు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు మహబూబ్ నగర్ జిల్లా సహాయ కమిషనర్ మదనేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించబడినది. ఈకార్యక్రమంలో ఆలయ ఈ.ఓ. దీప్తి, ఆలయ అర్చక, సిబ్బంది, వివిధ సేవా సంస్థలసభ్యులు, భక్తులు, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, అలంపూర్ బ్రాంచ్ మేనేజర్ భీమా నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

వస్తున్నాం..లింగమయ్య

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేశారు. టికెట్ ధర అచ్చంపేట డిపో నుంచి 160 రూపాయలు, నాగర్‌కర్నూల్ డిపో నుంచి 250 రూపాయలుగా నిర్ణయించినట్లు ఆర్టీసీ మహబూబ్‌నగర్ రీజినల్ మేనేజర్ సంతోష్ కుమార్ తెలిపారు. ప్లాస్టిక్ కవర్లుబాటిల్స్ పూర్తినిషేధం ఉందని, ప్రాణికులు యాత్రికులు ఎవరు ప్లాస్టిక్ వస్తువులు ప్లాస్టిక్ బాటిల్లు తీసుకురావద్దని నాగర్‌కర్నూల్ డిఎఫ్ఓ రేవంత్ చందర్ కోరారు.

కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేసిన సర్పంచ్

దేవరకద్ర, మార్చి 31 ప్రభాతవార్త: పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఉన్నదని జీనుగురాల సర్పంచ్ నాగమ్మ సాయిలు అన్నారు. సోమవారం దేవరకద్ర మండల పరిధిలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే పథకా లు అర్హులైనప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటామని జీనుగురాల సర్పంచ్ అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరహరి, మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, కురుమూర్తి దేవస్థాన చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

భూత్పూర్‌లో మూడు స్కూల్స్‌ను తనిఖీ చేసిన డీఈఓ

భూత్పూర్, మార్చి 31, ప్రభాతవార్త: ఫౌండేషనల్ లిటరసీ స్కూల్ (ఎఫ్ఎల్ఎస్) తనిఖీలో భాగంగా మంగళవారం భూత్పూర్ పరిధిలోని మూడు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్ని జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ)ప్రవీణ్‌కుమార్, అకాడెమిక్ మానిటరింగ్ అధికారి(ఏఎంఓ) దుంకుడు శ్రీనివాస్, భూత్పూర్ మండల విద్యాశాఖాధికారిణి(ఎంఈఓ) ఉషారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమిస్తాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథ మికోన్నత పాఠశాల, దయానంద విద్యామందిర్ ప్రాథమికోన్నత పాఠశాల, పోతులమడుగు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను అధికారులు విడివిడిగా సందర్శించి మూడో తరగతి విద్యార్థుల అభ్యసన ప్రక్రియను పరిశీలించారు. ఎఫ్ఎల్ఎస్‌ను జిల్లా డైట్ కళాశాల ఛాత్రోపాధ్యాయులు పర్యవేక్షించారు. దేశవ్యాప్తంగా పాఠశాలల్లోని మూడో తరగతి విద్యార్థుల అభ్యసన ప్రక్రియను30,31 తేదీలలో రెండ్రోజుల పాటు నిర్వహిస్తు న్నారు. ఈ క్రమంలో మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ పథకం కింద 17 స్కూల్స్ సెలెక్ట్‌కాగా, ఇందులో ఒక్క భూత్పూర్ మండలంలోనే మూడు సెలెక్ట్ కావడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఠాగూర్ ఇతర స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు పాల్గొన్నారు.

చికెన్, మటన్ షాపుల మూసివేత

మద్దూరు, మార్చి 31 ప్రభాతవార్త: శ్రీ ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా ఏప్రిల్ 1 బుధవారం నేడు మద్దూరు పట్టణంలోని అన్ని చికెన్, మటన్ దుకాణాలను మూసివేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ఆదేశించారు. ఆ రోజు మాంసం విక్రయాలు పూర్తిగా నిషేధమని తెలిపారు. ఆదేశాలను ఉల్లంఘిస్తే లైసెన్సులు రద్దు చేసి షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. 2019మున్సిపల్‌చట్టం ప్రకారం చర్యలు తీసు కుంటామని తెలిపారు. ప్రజలు, వ్యాపారులు సహకరించాలని కోరారు.

జాతీయ స్థాయిలో కానిస్టేబుల్ రాజశేఖర్‌కు సిల్వర్ మెడల్

జడ్చర్ల, మార్చి 31 ప్రభాతవార్త : మహబూబ్ నగర్ జిల్లా, జడ్చర్ల మండలం, పోలేపల్లి గ్రామానికి చెందిన కానిస్టేబుల్ కటిక రాజశేఖర్ జాతీయస్థాయిలో ఫోటోగ్రాఫ్ విభాగాల్లో సిల్వర్ మెడల్ సాధించాడు. మహారాష్ట్ర లోని నాగ్ పూర్‌లో ఈనెల 29 ప్రారంభింభమైన 69వ జాతీయ పోలీస్ డ్యూటీ మీట్‌లో హైదరాబాద్ సిటీ ఆర్మ్‌డ్ విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కటిక రాజశేఖర్ ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ విభాగంలో నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రజిత పతకాన్ని కైవసం చేసుకోవడంతోపాటు, ఫోటోగ్రఫీ టీం విభాగంలోను రన్నరప్ ట్రోఫీ సాధించాడు. జాతీయ పోలీస్ డ్యూటీ మీట్‌లో పతాకాన్ని సాధించినందుకు హైదరాబాద్ పోలీస్‌ఉన్నతాధికారులు రాజశేఖర్‌కు అభినందనలు తెలపడంతో పాటు, పోలెపల్లి గ్రామస్తులు సైతం రాజశేఖర్ సాధించిన విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.